DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, నవంబర్ 13, 2025




# చరిత్రకెక్కనున్న మేడారం

- గిరిజన సంప్రదాయం సంస్కృతి ప్రపంచవ్యాప్తంగాతెలియాలె
- ఇప్పటికె ఆలస్యమైంది జాతర సమీపిస్తుంది
- పనుల్లో వేగం పెంచితే బాగుంటది
- ఇంకా వేగంగా జరగాలి.. డిశంబర్ చివరి తేది
- మంత్రులు పొంగులేటి, కొండ సురేఖ, అడ్లూరి,సీతక్క సమీక్ష

5 లో




## ఆకాశాన్ని తాకేలా ఎత్తైన భవనాలు

# బోడుప్పల్‌లో.. అడ్డగోలు నిర్మాణాలు

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ కట్టడాలు ఆకశాన్నంటుంతున్నాయి ఒక్కో భవనం సుమారు ఐదు నుండి ఆరంతుస్తుల పైననే నిర్మాణాలు జరుపుతున్నారు అంతే కాదు కమర్షియల్ కాంప్లెక్స్ లు సైతం ట్రైన్ భోగిల వలె ప్రధాన రహదారి పక్కనే వెలుస్తుంటే మునిసిపల్ అధికారుల మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారుల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా,టౌన్ ప్లానింగ్ అధికారులు తరచూ తిరిగే ప్రాంతం లో సైతం మేడ మీద మేడ కడుతున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకునే దిశగా ముందుకు సాగక పోవడం పట్ల ఆ శాఖాధికారులు ముడుపులు భారీస్థాయిలో పుచ్చుకున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి

- బోడుప్పల్, (డిడి9 వార్త)

- నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు
- ఐదు ఆరంతస్థుల పైననే కట్టడాలు
- తొమ్మిది పది గదుల కమర్షియల్ కాంప్లెక్స్ లు
- అక్రమార్కులకు అండగా అవినీతి అధికారులు
- టౌన్ ప్లానింగ్ శాఖలో భారీ ఎత్తున వసూళ్లు
- నగరం నడి బొడ్డునే నిర్మాణాలు పట్టించుకుని మున్సిపల్ అధికారులు
- ముడుపులతోనే మూలుగుతున్నారంటూ ఆరోపణలు
- తూతూ మంత్రంగా నోటీసులు ఆపై మరలా వసూళ్లు

2 లో




# నడిరోడ్డు పైన ఇసుక లారీలు

4 లో

- వాహనదారుల నరకయాతన
- అత్యవసర సేవలకు ఆటంకం
- అంబులెన్స్ వెళ్లడానికి సైతం దారిలేని వైనం
- భారీగా జామ్ అవుతున్న ట్రాఫిక్





14 లో

## నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పనులు వేగవంతం చేయాలి

- నాణ్యతా ప్రమాణాలను పాటించాలి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

# అర్హతకు పాతర అవినీతి జాతర

- విద్యాశాఖలో వికృత పోకడ
- అగ్రవర్ణాలకు పెద్దపీట
- ఎస్సీ ఎస్టీ బీసీలపై వివక్షత
- ఏ ఎంఓ నియామకంలో అడ్డదారులు
- అర్హులు ఉన్నా అనర్హతకు పట్టం
- ఒకే వ్యక్తికి మూడు జిల్లా స్థాయి పోస్టులు
- కలెక్టర్ ఆదేశాలంటూ ప్రచారం
- రాజకీయ ఒత్తిళ్ళ నేపథ్యంలో...
- ఆర్థిక రా బడికి తలొగ్గిములుగు విద్యా శాఖలో అడ్డదారి వ్యవహారాలు

4 లో

పవిత్రమైన విద్యాశాఖలో పైరవీల తంతుకి ప్రాధాన్యత లభిస్తుంది. పైసలిస్తే ఏ పనికైనా సిద్ధమనే అవినీతి ఉద్యోగుల తీరు తో విద్యావ్యవస్థ భ్రష్టు పట్టిపోతుంది. ములుగు విద్యాశాఖలో తాజాగా నెలకొన్న కొన్ని పరిణామాలు ఆ శాఖలోని అడ్డగోలు వ్యవహారాలకు నిలువుటద్దంగా నిలుస్తున్నాయి. ఓ ఏ ఎంఓ నియమానికి సంబంధించి సాగిన దొడ్డిదారి వ్యవహారం ఆ శాఖపై తీవ్ర విమర్శలకు దారితీసింది. జిల్లాలో స్థానికంగా ఉండే అనేకమంది అర్హులు ఉన్నప్పటికీ అనర్హులకు ఏ ఎంఓ గా పట్టం కట్టిన విద్యా శాఖలోని అవినీతి ప్రబుద్ధుల వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. రాజకీయపరమైన ఒత్తిళ్లు ఆర్థికంగా అంది వచ్చే రాబడి కోసం అడ్డదారు తొక్కిన అవినీతిపరులు తమ అవినీతి తంతును కప్పిపుచ్చుకునేందుకు కలెక్టర్ ఆదేశాలు అనే ఒక ట్యాగ్ను తగిలించుకుంటున్నారు.. అయితే ఏఎంఓ నియామకంలో దొర్లిని తప్పిదాల పై ఉపాధ్యాయ లోకంలో నిరసన వ్యక్తం అవుతున్న నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల అంశం కూడా వివాదాస్పదంగా మారుతుంది

డీడీ 9 వార్త, ములుగు బ్యూరో :

- నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు
- ఐదు ఆరంతస్థుల పైననే కట్టడాలు
- తొమ్మిది పది గదుల కమర్షియల్ కాంప్లెక్స్ లు
- అక్రమార్కులకు అండగా అవినీతి అధికారులు
- టౌన్ ప్లానింగ్ శాఖలో భారీ ఎత్తున వసూళ్లు
- నగరం నడి బొడ్డునే నిర్మాణాలు పట్టించుకుని మున్సిపల్ అధికారులు
- ముడుపులతోనే మూలుగుతున్నారంటూ ఆరోపణలు
- తూతూ మంత్రంగా నోటీసులు ఆపై మరలా వసూళ్లు

# బోడుప్పల్‌లో.. అడ్డగోలు నిర్మాణాలు



## ఆకాశాన్ని తాకేలా ఎత్తైన భవనాలు

**బోడుప్పల్,నవంబర్ 11,(డిడి9 వార్త):** మునిసిపల్ శాఖలో టౌన్ ప్లానింగ్ విభాగం కీలకం,కేవలం అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించేందుకే ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విభాగాన్ని,ఏ ఒక్క ప్రభుత్వ అనుమతి లేకపోయిన ఆ భవన నిర్మాణాలు ఆపేందుకు పూర్తి హక్కులు ఆ శెఖ ఉన్నతధికారుల ఆదేశానుసారం టౌన్ ప్లానింగ్ విభాగానికి ఉన్నాయి.ఒక భవనానికి కనీస అనుమతులు ఫైర్ అనుమతులు,పర్యావరణ అనుమతులు,సెట్ బ్యాక్స్ ముందు భాగం ఐదు నుండి ఆరు మీటర్లు పక్కన సెట్బ్యాక్ కనీసం రెండు నుండి మూడు మీటర్లు ఉండాలి,ఎత్తు పరిమితులు,ప్రధాన రహదారి పక్కన నిర్మించాలంటే స్పెషల్ రోడ్ మార్జిన్ పర్మిషన్ తప్పనిసరి ఉండాలి.కానీ ఇక్కడ జరుగుతున్న నిర్మాణాలకు ఏ ఒక్క అనుమతి లేవని,నిబంధనలకు దూరంగా నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి, మునిసిపల్ అధికారులు దగ్గర ఉండి అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతులు ఎందుకు ఇస్తున్నారు,అనుమతులు ఇవ్వనప్పుడు పట్టపగలు నగరం నడిబొడ్డున జరుగుతున్న అక్రమ నిర్మాణాలు ప్రతి కంటికి కనపడుతుంటే మునిసిపల్ అధికారులకు ఎందుకు కనపడడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు, మున్సిపల్ శాఖలో ఉన్న కొందరు అధికారులు అవినీతికి పాల్పడడం వలన నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలు కోకొల్లలుగా పెరిగిపోతున్నాయి.జి ప్లస్ ఒకటి అనుమతులు మాత్రమే ఉన్నచోట జి ప్లస్ ఐదు,ఆరు లుగా వెలుస్తున్నాయి. కమర్షియల్ కాంప్లెక్స్ లకు పర్మిషన్ లు లేకపోయినప్పటికీ తొమ్మిది పది రూములు నిర్మాణాలు జరుగుతున్న అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలన ఆ సేఖ పై అవినీతి ఆరోపణలు బలంగా వస్తున్నాయి,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో చిలక నగర్ రోడ్ లో నార్త్ బాలాజీ హిల్స్ వద్ద బొమ్మకు గంగయ్య గార్డెన్ అతి సమీపాన లక్ష్మి గ్లాస్ ప్లై వుడ్ హార్డ్వేర్ పక్కన జరుగుతున్న భవన అక్రమ నిర్మాణం,గౌతమ్ నగర్ కాలనీ శ్రీనివాస నగర్ ఈస్ట్,బృందావన కాలనీ హెచ్ కె కన్స్ట్రక్షన్స్ పక్కన భారీ భవన నిర్మాణం మరియు గాయత్రి హిల్స్ ప్రారంభం లోనే ప్రధాన రహదారి వెంబడి పది రూముల కమర్షియల్ కాంప్లెక్స్ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి,వీటి పై పలుమార్లు అధికారులుకు ఫిర్యాదులు అందినట్లు ప్రాంత వాసులు చెబుతున్నారు.అయినప్పటికీ అధికారులు వారి పై చర్యలు తీసుకోకపోవడం తో ప్రాంత వాసులు అధికారుల పై విమర్శలు గుప్పిస్తున్నారు.దీనికి ఊతం ఇచ్చే విధంగా అధికారులు ప్రవర్తిస్తున్న తీరు ఆ సేఖకు మాయని మచ్చగా మిగిలిపోతుంది.ముడుపులు పుచ్చుకున్నారనే వార్తలకు ఊతం లభించినట్లయింది.అంతే కాదు అక్రమ నిర్మాణదారులకు అధికారులే అండగా నిలబడడం ఆశ్చర్యం.అందుకే ప్రధాన రహదారి వెంబడి ఉన్న మునిసిపల్ అధికారులు తరుచూ తిరుగుతున్న ప్రాంతం అయినప్పటికీ వారి పై చర్యలు తీసుకోరట అంతేకాదు భారీ స్థాయిలో ముడుపులు పుచ్చు కోవడం కారణంగా వారిపై చర్యలు తీసుకున్న ఏదో ఒకటీ చెప్పి తప్పించేస్తారట ఆపై అధికారుల దృష్టి మర్లించేందుకు తూ తు మంత్రంగా నోటీస్ లు జారీ చేసి పై అధికారుల ఒత్తిడి అని మరలా వసూళ్లకు పాల్పడతారనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపించడం గమనార్హం. మహా నగరంలో రోజు రోజు కు భవన మాఫియా చెలరేగిపోతుంది,అక్రమార్కులు రోజుకో తీరుగా అనుమతులు తెచ్చుకుని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు వాటిని నియంత్రించాల్సిన కొందరు అధికారులు మాత్రం అత్యాశ లక్ష్యంగా చేసుకుని అవినీతికి పాల్పడి అక్రమ నిర్మాణాలకు వెన్ను దన్నుగా ఉంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి అక్రమార్కులు అధికారుల చెంతకు చేరి వారికి కావాల్సింది సమర్పించి అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు అందిన కాడికి పుచ్చుకున్న కొంతమంది అవినీతి అధికారుల వలన మునిసిపల్ సేఖకే తలవంపులు వస్తున్నాయి. ఇకనైనా అధికారులు అక్రమ కట్టడాలపై కొరడా జులిపించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ముక్త కంఠంతో కోరుతున్నారు.













# మానవత్వాన్ని చాటిన విజయరామరాజు - కళ్యాణి దంపతులు

- **కుమారుడి పుట్టినరోజు -తల్లిదండ్రులు రక్తదానం.**
- **హైదరాబాద్ నుండి వచ్చి ఓ పాజిటివ్, ఏ పాజిటివ్ బ్లడ్ డొనేట్ చేసిన దంపతులు**

**భద్రాచలం, నవంబర్ 12 (డిడి9 వార్త)**





కుమారుడి జన్మదిన వేడుకను కేవలం ఆనందానికే పరిమితం చేయకుండా, నలుగురికి ప్రాణదానం చేసేందుకు అంకితం చేశారు సారపాక పట్టణానికి చెందిన ఆదర్శ దంపతులు, విజయరామరాజు కళ్యాణి. తమ కుమారుడు చాణిక్య జన్మదినాన్ని పురస్కరించుకుని, ప్రత్యేకంగా హైదరాబాద్ నుండి భద్రాచలం చేరుకుని, స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, భర్త విజయ రామరాజు ఓ పాజిటివ్ రక్తాన్ని, భార్య కళ్యాణి ఏ పాజిటివ్ రక్తాన్ని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం దానం చేశారు. ఈ దంపతులు చేసిన గొప్ప పని యువతకు ఆదర్శంగా నిలిచి, వారి మానవత్వాన్ని చాటుకుంది.

ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ, ఈ దంపతులు గత రెండు సంవత్సరాల నుండి తమ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం తలసేమియా పిల్లల కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో చాలా మంది రక్తం ఇవ్వాలంటే భయపడుతున్న తరుణంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం దంపతులు ఇద్దరిదీ గొప్ప మనసు అని అన్నారు, ప్రస్తుతం హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్నప్పటికీ కూడా కుమారుడి జన్మదినం సందర్భంగా భద్రాచలంలో రక్తదానం చేయాలని సంకల్పంతో ఈ సంవత్సరం హైదరాబాద్ నుండి భద్రాచలం వచ్చి రక్తదానం చేయడం అభినందనీయం అని వారి సేవతత్వాన్ని కొనియాడారు. నేటి సమాజంలో ఇలాంటి మంచి మనసున్న దంపతులు చాలా అరుదుగా ఉంటారని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. "ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఒక్క రక్తదానం ద్వారానే ప్రాణదానం చేయవచ్చు" అని ఆయన ఉద్ఘాటించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు దంపతులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విజయరామరాజుకళ్యాణి దంపతులను శాలువతో సన్మానించి, జ్ఞాపిక షీల్డ్ లను అందజేశారు.

# ఆధార్ బయోమెట్రిక్ అప్డేషన్ ప్రతి విద్యార్థికి తప్పనిసరి

- **జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు**

**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో :**



ములుగు పట్టణంలోని బిట్స్ ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంప్‌ను జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు బుధవారం సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల ఆధార్ వివరాలు సక్రమంగా ఉండటం ఎంతో ముఖ్యం అని, ముఖ్యంగా 5 నుండి 15 సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా ఎం బి యు 1 చేయించుకోవాలని సూచించారు. అలాగే 15 సంవత్సరాలు పైబడిన విద్యార్థుల మాండేటరీ బయోమెట్రిక్ అప్డేషన్ 2 చేయించుకోవడం అవసరమని తెలిపారు.

మరియు బయోమెట్రిక్ అప్డేట్ చేయనట్లయితే ఆధార్ నంబర్లు డియాక్టివేట్ అయ్యే ప్రమాదం ఉందని, అందువల్ల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంప్‌లను విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.

ఇందుకోసం ప్రతి విద్యార్థి తమ ఆధార్ జిరాక్స్ కాపీ తో క్యాంప్‌కు హాజరు కావాలని ఆయన సూచించారు.

ప్రస్తుతం ములుగు మండలంలో 3 క్యాంపులు, మంగపేట, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం మండలాల్లో ఒక్కో క్యాంపు ఏర్పాటు చేసినట్లు, ఈ ఆధార్ క్యాంప్ ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు.

ఈ సందర్భనలో ఆధార్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సాయిరాం పాల్గొన్నారు.

# ఆదివాసులు తాత ముత్తాతల నుండి సాగు చేస్తున్న భూములకు పట్టాలి ఇవ్వాలని

- **మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు**

**మంగపేట, నవంబర్ 12డీడీ 9వార్త**



షెడ్యూల్ ఏరియా మంగపేట తాసిల్ పరిధిలోని 25 గ్రామపంచాయతీలో ఆదివాసి గిరిజనులు తాత ముత్తాతల నుండి సాగు చేస్తున్న భూములు వందల ఎకరాల ఉన్నవి ఇట్టి భూమి రికార్డుకు ఎక్కలేదు ఇట్టి భూమిని సర్వే చేసి రికార్డు చేయాలంటు మంగపేట తహసిల్దార్ తోట రవీందర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చి వివరించిన మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియా మంగపేట మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో ఆదివాసి గిరిజనలు ఎండ్ల తరబడి మా తాతలు మా ముత్తాతల నుండి సాగు చేస్తున్న వివిధ రకాల రెవెన్యూ ప్రభుత్వ భూములను సర్వే చేసి అసైన్మెంట్ చేసి రికార్డులు ఎక్కించి మా ఆదివాసి గిరిజనులకు పట్టాలు ఇప్పించగలరని మంగపేట తాహసిల్దార్ తోట రవీందర్ ను కోరారు ఈ కార్యక్రమంలో మన్య సీమ మండల నాయకులు తోలేం నరసింహారావు, అన్నేబోయిన సమ్మయ్య, ఆక తిరుమల్ రావు, పూనెం రాములు, పెద్దల రాంబాబు, మన్య సీమ మండల మహిళ నాయకురాలు, పడిగా సంధ్య తదితరులు పాల్గొన్నారు



# సిపిఐ శతజయంతి ఉత్సవాలకు విరాళాలు అందించాలి

**డీడీ 9వార్త, ములుగు :**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 26వ తేదీన జరిగే భారీ బహిరంగ సభ కు,,మరియు ఈనెల 20వ తేదీన,,ములుగులో జరిగే సిపిఐ పార్టీ బస్సు యాత్రకు,, ప్రజలు,, వ్యాపారులు,, ఉద్యోగులు,, కార్మికులు,, సబ్బండ వర్గాల ప్రజలు విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సందర్భంగా ఈరోజు ములుగులో సురేందర్ టీ స్టాల్ వారి నుండి విరాళాలు ప్రారంభించడం జరిగినది,, కావున ప్రజలందరూ మాకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి, భారత కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వ రంగ ఉండాలని కోరుకునే పార్టీ,,ప్రైవేటు, కాంట్రాక్టు విధానాలను వ్యతిరేకించే పార్టీ,, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రభుత్వ రంగంలో నడవాలని కోరుకునే పార్టీ,,ప్రతి పేద, బడుగు, బలహీన వర్గాల, ప్రజలకు అవసరమైన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ,, కావున ప్రజలందరూ విరాళాలు అందించి సహకరించాలని,సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ విజ్ఞప్తి చేశారు,, ఈ విరాళాల కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజన్ పాషా,నాయకులు ముత్యాల రాజు, బండి నరసయ్య, గుంజే శ్రీనివాస్, మామిడి నటరాజ్, బుడిమె సదయ్య, మర్రి స్వామి, తిరుపతి, రాంజీ, ధన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామసభ

**నాగులవంచ,నవంబర్ 12,(డిడి 9 వార్త):**



మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద సాధారణ గ్రామసభ నిర్వహించారు.గ్రామ సభకు గ్రామ కార్యదర్శి బి చిరంజీవి అధ్యక్షత వహించారు. ఉపాధి హామీ పనులను నిర్వహించాలని గ్రామస్తులు కోరారు. వీధిలైట్లు అవసరం ఉన్న చోట వేయాలని గ్రామస్తులు కార్యదర్శిని కోరారు.గ్రామ సభలో ఆదాయ,వ్యయ ఖర్చులను గ్రామ కార్యదర్శి గ్రామ సభలో చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మతికేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు,మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి సతీష్, ఆశాలు, అంగన్వాడీ సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయిన కొండలు,కంభం పద్మ,కందిమళ్ళ బుచ్చిబాబు, మంద రాజ్ కుమార్,తురక వెంకటేశ్వర్లు, బాషాసాహెబ్,పడిశాల గోపి,భహాటం ఫణిరాజు, పడిశాల యశోద,ఓర్సు పుష్ప పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కు ముష్టికుంట్ల విద్యార్థి ఎంపిక



**బోనకల్,నవంబర్ 12,(డిడి 9వార్త):**

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కు మంగళవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపికల్లో మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన మండలం పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ముష్టికుంట్ల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి షేక్ నయీమ్ అండర్ 14 జంప్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపిక య్యారు. ఈ నెల 14న హైదరాబాదులో జింకానా గ్రౌండ్లో జరిగే రాష్ట్ర అథ్లెటిక్స్ మీట్ లో పాల్గొననున్నాడు ,నయీమ్ ను మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు,సిబ్బంది గ్రామస్థులు అభినందించారు.



## ఆది మారిస్తే అంతే సంగతులు..

- **పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలు లేవంటున్న స్థానికులు..**

**కరకగూడెం నవంబర్ 12 డి డి 9 వార్త ..**

ఏడుర్ల బయ్యారం నుండి తాడువాయి వెళ్లే ప్రధాన రహదారి ఆర్ అండ్ బి రోడ్డు పద్మాపురం, అనంతారం, మొగిలితోగు గ్రామల మధ్య వద్ద ఉన్న రోడ్డు పక్కన పెద్ద లోయ ఉందని ప్రజలకు తీవ్ర సమస్యగా మారింది. రహదారి పక్కన ఉన్న ఈ లోయ వర్షాకాలంలో నీటితో నిండిపోవడంతో రాకపోకలకు ఆటంకం కలుగుతోందని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, రోగులు ఈ రహదారిపై ప్రయాణించడంలో భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో వాహనదారులు ఈ లోయ సమీపంలో జాగ్రత్తగా వెళ్లకపోతే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు సంబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా ఈ లోయలో నీరు చేరి రహదారి దెబ్బతింటుందనీ, రోడ్డు పక్కన గార్డువాళ్లు లేకపోవడంతో మరింత ప్రమాదకరంగా మారిందని తెలిపారు. ప్రజల ప్రాణాల భద్రత దృష్ట్యా వెంటనే లోయ పూడ్చివేత, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని, సంబంధిత శాఖ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



# అర్హతకు పాతర... అవినీతి జాతర

- **విద్యాశాఖలో వికృత పోకడ**
- **అగ్రవర్ణాలకు పెద్దపీట**
- **ఎస్సీ ఎస్టీ బీసీలపై వివక్షత**
- **-ఏ ఎంఓ నియామకంలో అడ్డదారులు**
- **అర్హులు ఉన్నా అనర్హతకు పట్టం**
- **ఒకే వ్యక్తికి మూడు జిల్లా స్థాయి పోస్టులు**
- **కలెక్టర్ ఆదేశాలంటూ ప్రచారం**
- **రాజకీయ ఒత్తిళ్ళ నేపథ్యంలో...**
- **ఆర్థిక రా బడికి తలొగ్గి**
- **ములుగు విద్యా శాఖలో అడ్డదారి వ్యవహారాలు**

**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో :**

విద్యా శాఖ అవినీతి ఊబిలో వీలవిలాలాడుతుంది. జిల్లా విద్యా శాఖాధికారిపాణిని, దిలీప్, అవినీతి అధికారుల చేతికి చిక్కినా విషయం మనకు తెలిసిందే. పత్రికలు, ఉపాధ్యాయ సంఘాలు కోడై కూసిన ములుగు జిల్లా ఉన్నతాధికారులతో సహా ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదు, మితిమీరిన రాజకీయ జోక్యం మరియు డబ్బులకు కక్కుర్తి పడి అక్రమ సంపాదనలో నిమగ్నమై విద్యాశాఖలో ఎక్కువైయి "విద్యా శాఖ మిథ్యా శాఖ"గా మారింది.విద్యా శాఖకు సంబంధం లేని అధికారులను నియమించడం వల్ల విద్యా శాఖ నియమ నిభందనలు ప్రక్కన పెట్టి ప్రతి పనికి కలెక్టర్ పేరు మంత్రి పేరు చెప్పి నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు చేస్తున్నారు.

వివరాల్లోకి వెళితే సమగ్ర శిక్షలో ఏ ఎం ఓ గా ఉన్న మల్లారెడ్డి గారిని తప్పించి నూతన నియామకాలకు దరఖాస్తులు తీసుకున్నారు నిబంధనల ప్రకారం రాష్ట్ర స్థాయి పరీక్ష రాసినవారు వారు లేనపుడు గెజిటెడ్ హెడమాస్టర్లను వారు లేని యెడల వేరే వారిని నియామకం చెయ్యాలి కాని విద్యా శాఖ నియమ నిబంధనలను తుంగలో తొక్కి ఏ ఎం ఓ మల్లారెడ్డిని తొలగించి అదే పాఠశాలలో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ శ్యామ్ సుందర్ని ఏ ఎం ఓ గా అక్రమ నియామకాన్ని చేయడం వెనుక ఎవరి హస్తముంది.ఇది పూర్తిగా ప్రధాన ఉపాధ్యాయులను అవమానించడమే అవుతుంది. జిల్లాలో ఏ ఎం ఓ పోస్టుకు రాష్ట్ర స్థాయి పరీక్షల్లో అర్హులు అయినా జాతీయ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు కూడా ఉన్నారు ,పరీక్ష రాసిన వారికి ములుగు జిల్లాలో స్థానికంగా ఉండేవారికి ఇవ్వకుండా హనుమకొండ ,వరంగల్ నుండి రోజువారీగా వచ్చి వారికి ఇవ్వడం అంటే ఉత్తమ ఉపాధ్యాయులను అవమానించడమే అవుతుంది. అర్హతలు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపాధ్యాయులను కాదని అగ్రవర్ణ ఉపాధ్యాయునికి కుల ప్రాతిపదికన 3 పోస్టులలో నియమించడం వెనుక అగ్రవర్ణ లాభియింగ్ మరియు ధన బలం ఉన్నట్లు మనకు స్పష్టంగా అర్థం అవుతుంది.




ములుగు జిల్లా ఉపాధ్యాయ లోకానికే అవమానంగా భావిస్తున్నాం. గతం లో ఉమ్మడి జిల్ల సైన్స్ అధికారిగా తొలగించిన వ్యక్తికి ఇవ్వడం అంటే అవినీతికి దారులు తెరచినట్లే అని ఉపాధ్యాయ లోకం మొత్తం చర్చించుకుంటుంది.

అంతర్జాతీయ ఎక్స్పోజర్ సందర్శన మరియు విద్యా మార్పిడి కార్యక్రమానికి ఎంపిక చేయు (3)ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులను 1స్కూల్ అసిస్టెంట్ 1గెజిటెడ్ హెడ్ మాస్టర్ 1)ఎంపిక చెయ్యాల్సి ఉంటుంది. అందులో కూడా గెజిటెడ్ హెడ్ మాస్టర్ స్థానం లో శ్యామ్ సుందర్ ను ఎంపిక చెయ్యడం విద్యా శాఖ అవినీతి జరిగింద చెప్పవచ్చు. విద్యా శాఖలో ఏ శాఖలో లేని విధంగా రాజకీయ అధికార జోక్యం తో విద్యాశాఖాను భ్రష్టు పట్టిస్తున్నా రు. జిల్లా స్థాయి లో పాఠశాలల తనిఖీకి ప్యానల్ టీమ్ లు ఏర్పాటు చేశారు. అందులో కూడా శ్యామ్ సుందర్ పేరు ఉండడంతో జిల్లా విద్యా శాఖలో ఒకే ఒక్కడు జిల్లా స్థాయి 3 పోస్ట్ లలో నియమించడం చూసి జిల్లాలో సమర్థులయినా జి హెచ్ ఎంలు, ఉపాధ్యాయులు లేరా అని ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులు జిల్లా వాసులు మేధావులు విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు,జిల్లా ఉన్నతాధికారులను ప్రశ్నిస్తున్నారు.

అక్రమ నియామకాన్ని రద్దు చేసి అవినీతి అక్రమాలతో కొట్టు మీట్టాడుతున్న జిల్లా విద్యాశాఖను సమూలంగా ప్రక్షాళన చెయ్యాలని ,అర్హులయినా ములుగు జిల్లా లో స్థానికంగా ఉండే ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చెయ్యాలని, కులం కార్డు తో మరియు ఎలాంటి రాజకీయ ఒత్తిడితో పొందిన 3పోస్టులను రద్దు చెయ్యాలని , ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారమే భర్తీ చేయాలని మంత్రి సీతక్క ని మరియు జిల్లా కలెక్టర్ ని కోరుతున్నాం.

**గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ ఫిర్యాదు**

కలెక్టర్ ఆదేశంతో ఏ ఎం ఓ నియామకం పట్ల గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ అభ్యంతరం తెలిపినందున ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆదేశానుసారము నియామకాలు చేపడతామని ములుగు డీఈవో సిద్ధార్థ రెడ్డి తెలిపారు.





## నడిరోడ్డు పైన ఇసుక లారీలు – వాహనదారుల నరకయాతన..

- **అత్యవసర సేవలకు ఆటంకం: అంబులెన్స్ వాహనం వెళ్లడానికి మార్గం లేకుండా ఇసుక లారీలతో రోడ్డు పూర్తిగా వాహనాలతో నిండిపోయింది..**
- **రోడ్డు పై లారీలు: రోడ్డు నిండా లారీలు నిలిపివేయడంతో ట్రాఫిక్ పూర్తిగా స్థంభించింది ..**

**మణుగూరు/ నవంబర్ 12 డి డి 9 (ప్రతినిధి)**

రాజుపేట-మల్లేపల్లి. సి ఎస్ పి సెంటర్ ఎటురి నాగారం వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం ఒక భయానక దృశ్యాన్ని తలపిస్తోంది. రోడ్డు మొత్తం ఇసుక లారీలతో నిండిపోయి రాకపోకలు పూర్తిగా స్థంభించిపోయాయి. రహదారిపై లారీలు ఎక్కడ పడితే అక్కడ నిలిపేయడంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న వాహనాలు, ఆటోలు, బైకులు కూడా వెళ్లడానికి సందు లేకుండా పోయింది. రహదారిపై పూటల తరబడి ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో వాహనదారులు నరక యాతన అనుభవిస్తున్నారు. అంతేకాదు, ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్సులు కూడా కదల్లేకపోవడం ప్రజల హృదయాలను కలచివేస్తోంది. అనారోగ్యంతో ఉన్న రోగులు, గర్భిణీలు, వృద్ధులు అంబులెన్సుల్లో వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. ఈ పరిస్థితిని చూసిన వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇసుక లారీ డ్రైవర్ల నిర్లక్ష్యాన్ని తప్పుపడుతున్నారు. రహదారులపై లారీలు నిలిపివేయవద్దని పలుమార్లు పోలీస్ శాఖ హెచ్చరించినప్పటికీ, ఆ హెచ్చరికలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇసుక రవాణా పేరుతో డ్రైవర్లు, మైనింగ్ కాంట్రాక్టర్లు రహదారులను ఆక్రమించుకోవడం సాధారణం అయిపోయింది. కొందరు స్థానికులు ఈ రహదారిని వాడటమే మానేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “రోజూ ఈ మార్గం గుండా ఉద్యోగానికి వెళ్ళడం కష్టంగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు లారీలు నిలబడి ఉంటాయి. బైక్ వెళ్లే సందు కూడా దొరకడం లేదు” అని ఒక వాహనదారు తెలిపారు. ప్రజల ఈ సమస్యపై అధికారులు, పోలీస్ శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రహదారిని శుభ్రం చేసి, లారీలను నిర్దిష్ట స్థలాల్లోనే నిలిపేలా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.








# చరిత్రకెక్కనున్న మేడారం,,!!

- **గిరిజన సంప్రదాయం సంస్క్రు తి ప్రపంచవ్తంగాతెలియా లె,,**
- **ఇప్పటికె ఆలస్యమైంది జాతర సమీపిస్తుంది,,**
- **పనుల్లో వేగం పెంచితే బాగుంటది,,**
- **ఇంకా వేగంగా జరగాలి డిశంబ రె చివరిది,**
- **జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులె టి,కొండసురేఖ, సూచనలు,**
- **అడ్లూరి,,సీతక్క సమీక్ష,**

**డి డి 9 వార్త, ఏటూరు నాగారం ఏజెన్సీ**

మేడారం మహజాతర ఈసారి చరిత్ర కెక్కనున్నదని మంత్రులు సూచించారు, మహజతర సమీపిస్తుంది,గిరిజన సంప్ర దాయం, వాల్లసంస్రూృతి ప్రపంచవ్యాప్తం గా తెలిసేలా ఉండాలని సి ఎం అన్నారు. అదేవిధంగా పనులు ఉండాలని మాష్టర్ ప్లాన్ రూపొందించి ఆదునిక పరిజ్ఞానం దోహదపడుతుంది, ఈక్రమంలొ పను లుచకచకా కావాలని కోరారు, నలుగురు మంత్రులను సి ఎం మేడారం పోయిరమ్మ న్నారు .పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి జిల్లా ఇంచార్జీమంత్రి,సీనియర్ మంత్రి అడ్లూరి ,,దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ, గిరిజన,శిశుసంక్రేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మేడారాన్ని సంద ర్సించారు,

**గద్దెలు,,ప్రహరీ పనులు వెగం పెంచాలె,,!!**

గద్దెలు,ప్రహరీగోడ పనులు వేగం పెంచాలని ,సమయం ఆసన్నమైందని మంత్రులు సూచించారు, పనులు ఏ మేరకు పురొగతిలోకి వచ్చాయి ఆర్ అండ్ బి ఈ ఈ ఉన్నతాదికారులు తెలిపా రు,ఈ ఎన్ సి చీప్ మ్యాప్ ద్వార వివరించ గా పనులు నేరుగా పూర్తవుతుండగా మ్యా పెందుకని పొంగులేటి అనడంతొ సీతక్క అంతెకదన్నారు, కొండసురేఖ ఓఅడ్లూరి ఇద్దరు మంత్రులు చూస్తుండిపోయారు, డిశంబర్ గడువు దగ్గరపడతుందని, అధి కారులు దూకుడు పెంచాలని,తెలపడం ఆశ్చర్యానికి గురయ్యరు, అంతెకాకుండా గద్దెలపనులు దగ్గరపడటం బాగుందని సంతృప్తిని వ్యక్తంచేశారు, అదేవిదంగా ప్రహరీపనులు కూడ ఇంకా ముందెకు నడవాలన్నారు, దీంతొపాటుగా రోడ్డుప నులు కూడా తొందరగా కావాలన్నారు,

**సమీక్షలొ పనులపై వాడి,వేడి గాచర్చా,,!!**

జతరపనులపై నిర్వహించిన చర్చలు వాడి,వేడిగా మంత్రులు చర్చించారు, అధికారులు ఇంకా స్పీడుపెంచాలన్నా రు, మిగతాపనులు కూడ పురోగతిలొ ఉండాలని తొలిపారు, మాస్టర్ ప్లాన్ ప్రకారం జరగాలని ఆదేశించినట్లు, ఆర్కిటిక్ అధికారులు మంత్రులదృష్టుకి తెచ్చారు, చివరిగా సీతక్క,కొండా సురేఖ మాట్లాడారు, పనులు ఇంకా అభివృద్దిలొ కి వచ్చెందుకు అధికారులు పనిచేస్తెనే బా గుంటుందన్నారు, ఈసారి జరిగే జాతర ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తిచెందెవిధంగా ఉండునట్లు చేయడం మనబాద్యతన్నా రు, గిరిజన సంస్త్రుతి,సంప్రదాయం ఉట్టి పడేవిధంగా ఉండాలన్నారు, జిల్లాకలెక్టర్ టి ఎస్ దివాకర్ ,ఎస్పి శబరీష్ డి ఎస్పి రవీందర్ ,అదనపు కలెక్టర్ మహేందర్ జి ఐటిడి ఎ పీ ఓ చిత్రామిశ్రా, పోలీసులు కాంగ్రేసు పార్టినాయకులు, మార్కేట్ చైర్ పర్సన్ రేగకళ్యాణి, గ్రంథాలయ చైర్మేన్ రవింద్ర, జిల్లా అద్యక్షులు పైడాకుల అశో క్,తాడ్వాయి మండల అద్యక్షులు బొల్లుదే వెందర్, పాకసాంబయ్య పెలిసంపత్,అ రెంలచ్చుపటేల్, అనంతరెడ్డి, తహశీల్దార్ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి గ్రస్తుని గృహాన్ని సందర్శించిన
# జిల్లా క్షయ నివారణ అధికారి

**చింతకాని,నవంబర్ 12,(డిడి9 వార్త):**

మండలంలోని గాంధీ నగర్ గ్రామంలో చింతకాని వైద్యాధికారి ఆల్తాఫ్ పర్యవేక్షణలో చింతకాని మండలంలోని పందిళ్లపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలోని గాంధీనగర్ గ్రామంలోని మల్టీ డ్రగ్ రెసిస్టెన్స్ కేసును జిల్లా క్షయ వ్యాధి ని ర్మూలనా అధికారి డాక్టర్ వరికుటి సుబ్బా రావు గృహ సందర్శించారు.క్షయ వ్యాధి మందులు వాడుతున్న వ్యక్తికి మనోధైర్యా న్ని కల్పిస్తూ,అందుతున్న సేవల గురించి తెలుసుకుంటూ, బలమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. అలాగే టీబీ ముక్త్ భారత్ అభియాన్ కా ర్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నా రు. ఆశా కార్యకర్తలు గ్రామాల్లోని క్షయ వ్యాధిగ్రస్తులను సందర్శించి వారికి అం దుతున్న మందులతో పాటు, పేషెంట్ కి మనోధైర్యాన్ని నమ్మకాన్ని కల్పించాలని సూచించారు. అదేవిధంగా మండలం లోని ఏ ఒక్కరికైనా ఎడతెరపి లేని దగ్గు వారం పైబడిన జ్వరాలు శరీరంలో మూడో వంతు బరువు తగ్గిపోవడం మొదలైన లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలోని ఆరోగ్య మందిరానికి పోయి తెమడ పరీక్ష చేయించుకొని వ్యాధి నిర్ధా



రణ జరిగినట్లయితే వ్యాధి తగ్గే వరకు ఉచిత మందులను సరఫర లభించున ని తెలియజేశారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది కూడా క్షయ వ్యాధిగ్ర స్తులను సందర్శించి వారి ఆరోగ్య సమ స్యలను తెలుసుకొని పరిష్కరించాలని తెలియచేసారు. గ్రామంలో ప్రతి ఒక్కరి కి స్క్రీనింగ్ చేసి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలకు పంపించాలని తద్వారా ప్రతి పంచాయతీని క్షయ రహిత పంచా యతీగా,చింతకాని మండలాన్ని క్షయ రహిత మండలంగా తీర్చిదిద్దాలని తెలి యజేశారు,న్యూట్రిషన్ కిట్ కూడా అం దజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పిఎండిటి టిబిహెచ్ఐవి కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి టిబి నోడల్ ఆఫీసర్ హెల్త్ సూపర్ వైసర్ కృష్ణారావు,టీబి సూపర్వై జర్ ఇమామ్ ఆశాలు సఫియా ఈశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.





# భయపెట్టడం కాదు, జాగ్రత్త చెప్పడం మా ఉద్దేశం

- **నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ**

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 12 (డీడీ9 వార్త) :**

రోడ్డు భద్రతను కాపాడడంలో ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా ఉండాలని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలను పూర్తిగా నివారించాలని నిజామాబాద్ ట్రాఫిక్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మస్తాన్ అలీ పిలుపునిచ్చా రు. బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద బుధవారం డ్రైవర్ల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సవరించిన మోటార్ వాహనాల చట్టం కఠినతను వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం అంటే మీ జీవితం, ఇతరుల జీవితం రెండింటినీ ప్రమాదంలోకి నెట్టడమేనని, ఈ చట్టం భయపెట్టడానికి కాదు, జాగ్రత్త చెప్పడా నికని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2019లో అమలు చేసిన సవరణ చట్టం ప్రకారం, డ్రంక్ అండ్ డ్రైవ్ నేరానికి జరిమానా ₹10 వేలకు పెంచబడింద ని, మొదటిసారి పట్టుబడిన వారికి ఆరు నెలల వరకు జైలు శిక్ష, అలాగే డ్రైవింగ్ లైసెన్స్‌ను కనీసం మూడు నెలలపాటు సస్పెండ్ చేసే అధికారం అధికారులకు ఉందని వెల్లడించారు. మూడు సంవ త్సరాల వ్యవధిలో మళ్లీ డ్రంక్ అండ్ డ్రైవ్ నేరం చేస్తే జరిమానా ₹15 వేల వరకు విధించబడటమే కాకుండా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని, పునరావృత మయ్యే డ్రైవర్ల లైసెన్స్‌లు శాశ్వతంగా రద్దు చేయబడవచ్చని పేర్కొన్నారు.

జరిమానా మొత్తాన్ని పెంచడం అనేది ప్రభుత్వ ఆదాయాన్ని పెంచ డానికోసం కాదని రోడ్లపై నిర్లక్ష్యంగా ప్రవర్తించే డ్రైవర్లలో అవగాహన కలి గించడం, వారి నిర్లక్ష్యం వల్ల కలిగే ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా తీసుకున్న చర్యని తెలిపారు. ప్రతి సంవత్సరం వేలాది మంది మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కోల్పో తున్న నేపథ్యంలో ఈ కఠిన నిబంధనల ద్వారా ప్రతీ డ్రైవర్‌లో బాధ్యత, నియం త్రణ, ఆలోచనాత్మకత పెరగాలి అనేది ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు. వాహనాలు ఏవైనా ప్రతి వాహనదారు డు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ ట్రాఫిక్ విభాగం సీఐ చందర్ రాథోడ్, సిబ్బంది వినోద్, ఆయా వాహనాల డ్రై వర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

- **నాణ్యతతో రాజేపడేది లేదు.**
- **తేడా వచ్చిన ఉపేక్షించేది లేదు.**
- **రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

**డీడీ 9 వార్త, ములుగు / ఏటూరు నాగారం ఏజెన్సీ :**

శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.

బుదవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 11 గంటల 30 ని ముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్పా ర్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు గార్లకు **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,** ఎస్.పి. శబరిష్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి ,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ లు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

అనంతరం మంత్రులు మేడారం హరిత కాకతీయ హోటల్ లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లతో కలసి సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదార్లతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మేడారం లో కోనసాగుతున్న అభివృద్ధి పనులపై, ప్రాకారం లోపల,సివిల్ పనులు, గద్దెల ఎత్తు పెంచడం, నిర్మాణం ,ప్రధాన ద్వారాలు, ఆర్చ్, 4 వాచ్ టవర్లు, ప్రాకారనికి చుట్టూ సిసి రోడ్డు పనులను సమాంతరంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. దీనికితోడుగా గ్రీనరీ, ప్లాంటేషన్ చేయాలన్నారు. కావలసిన గ్రానైట్ వేగవంతంగా తెప్పించుకోవాలని అన్నారు. మెన్ మెటీరియల్ పెంచి 24 గంటలు పనులు జరగాలన్నారు. మేడారం లో రోడ్డు నిర్మాణ పనులు డివైడర్లు, ప్లాంటేషన్ తో సహా నెల రోజుల్లో పూర్తి కావాలి. మాస్టర్ ప్లాన్ లో భాగంగా మొదటి విడతలో క్యూ లైన్ షేడ్స్, 4 రోడ్డు లైన్ల విస్తరణ, టెంపర్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3 వేల నుండి 10 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. 19 ఎకరాలు భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కోరిన విధంగా జంపన్నవాగు పై చెక్ డ్యామ్ ల ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాశ్వత బస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించాలని, పర్యాటక శాఖ ద్వారా జంపన్నవాగు అభివృద్ధి, సుందరికరణ ప్రతిపాదనలు సిద్ధం చెయాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా 4 అధునాతన పశు వద శాలల ఏర్పాటు చేయాలని తెలిపారు. మేడారం చుట్టుప్రక్కల రహదారులకు మరమ్మతులు చేయాలి. మేడారం కు వచ్చే ప్రధాన రహదారిలో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా ప్రధాన రహదారిలో అక్కడక్కడ మిగిలి ఉన్న పనులతో పాటు మల్లంపల్లి బ్రిడ్జి, కటాక్షపూర్ బ్రిడ్జి పై ప్రత్యేక శ్రద్ధ చూపి డిసెంబర్ 15 లోగా పూర్తి కావాలని నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించేందుకు ఈ నెల 22 న వస్తామని, నిర్దేశిత ఆయా పనులు పూర్తి కావాలని అన్నారు. నాణ్యతతో రాజేపడేది లేదని, తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జాతరకు పక్షం రోజుల ముందుగానే అన్ని పనులను పూర్తి చేస్తామని, గిరిజన పూజార్ల సూచన మేరకే పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని అన్నారు.ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే రెండు వందల సంవత్సరాల కాలం పాటు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, 25 రోజుల క్రితం పనులు ప్రారంభం కాగా ఆయా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, భవిష్యత్ లో 10 కోట్ల మంది భక్తులకు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మేడారం మాస్టర్ ప్లాన్ పై త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఎంత డబ్బు ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, అన్ని పనులను పూర్తి చేసి రానున్న మేడారం మహా జాతరను విజయవంతం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, గతంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను నేటి ప్రజా ప్రభుత్వం చేస్తున్నదని వివరించారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశించిన సమయంలో సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.









**రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ**

మంత్రి ఏ. లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ వాళ్ళను దర్శించుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ దేవుళ్ళ ప్రాంతాలలో గిరిజనుల సాంప్రదాయ పద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, గిరిజనుల అస్తిత్వం,ఆత్మగౌరవానికి విలువలు ఇస్తూనే పనులు చేపడుతున్నట్లు , మరో వారం రోజుల్లో గా గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందని వివరించారు. భక్తులు విశ్వాసం నమ్మకంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తున్నారని, వారి విశ్వాసం దెబ్బ తినకుండా ఆదివాసీల అస్తిత్వం కాపాడుకుంటూ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం సాయంత్రం 3 గంటల 40 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు.

# జ్వరంతో మహిళ మృతి

**వాజేడు, నవంబర్ 12 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన వాసం తులసి (45) అనే మహిళ జ్వరంతో మృతి చెందిన దుర్ఘటన బుధవారం చోటుచేసుకుంది. గత కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు ఏటూరు నాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి ములుగు ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ కూడా ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించమని సూచించారు. అయితే, కుటుంబ సభ్యులు ఆమెను సొంత గ్రామానికి తీసుకు వచ్చారు. అనంతరం ఆరోగ్యం విషమించడంతో 108 అంబులెన్స్ సహాయంతో వాజేడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే తులసి మృతి చెందింది. వాజేడు వైద్యులు పరిశీలించి ఆమె మరణించినట్లు నిర్ధారించారు.



# విద్యార్థులకు వాటర్ బాటిల్ల పంపిణీ

**మహాదేవపురం నవంబర్ 12 (డిడి 9వార్త )**

భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలం సూరారం జిల్లా పరిషత్, ప్రాథ మిక పాఠ శాలల్లో ని విద్యార్థులకు బుధవారం నాడు వాటర్ బాటిల్లను పంపిణీ చేశారు.నాగుల దేవేందర్ రెడ్డి ఆర్థిక సహాయంతో మడక మధు సహకారంతో విద్యార్థులకు 220 స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కోట రాజబాబు, జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్, పిఎసిఎస్ చైర్మెన్ చల్లా



తిరుపతి రెడ్డి, ఎంఈఓ ప్రకాష్ బాబు పాఠశాల మాజీ ఎంపీపీ మాజీ జెడ్పీటిసి, మాజీ సర్పంచి తదితరులు పాల్గొని విద్యార్థులకు Effort వాటర్ బాటిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థికంగా సహకరించిన దేవేందర్ రెడ్డి ని అభినందించి శాలువా తో సన్మానించారు

# ములుగు జిల్లాలో ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అధికారుల చర్యలు

**డీడీ 9వార్త, ములుగు బ్యూరో :**

పౌరసరఫరాల శాఖ సంస్థ - ఖరీఫ్ 202526 పంటకాలంలో రైతుల వద్ద నుండి వరి ధాన్యం మద్దతు ధర క్రింద కొనుగోలు చేయుటకురైతుల కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా కొనుగోలు చేయుటకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకొనుఇంది

జిల్లాలో ఉన్న రైతుల ఖరీఫ్ 2025 26 వానాకాలం సీజన్లో రైతుల వద్ద నుండి వరి ధాన్యం మద్దతు ధర క్రింద కొనుగోలు చేయుటకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. అందులో భాగంగా గత వానాకాలం 202425 ధాన్యం కొనుగోలు తో పోలిస్తే ఈ వానాకాలం 202526 లో జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలు ఈ దిగువ తెలుపనీయనది.

వానాకాలం 202425 (ఖరీఫ్)

వానాకాలం 202526 (ఖరీఫ్)

వరి ధాన్యం కొనుగోలు చేయుటకు మొత్తం తెరిచిన కొనుగోలు కేంద్రాలు 200

**వరి ధాన్యం కొనుగోలు చేయుటకు**



**మొత్తం తెరిచిన కొనుగోలు కేంద్రాలు**

185

కొనుగోలు కేంద్రములో వచ్చిన మొత్తం ధాన్యం (మెట్రిక్ టన్నులలో) : 3094.000

కొనుగోలు కేంద్రములో వచ్చిన మొత్తం ధాన్యం (మెట్రిక్ టన్నులలో) : 3562.480

17 శాతం తెమతో కొనుగోలు కేంద్రములో వచ్చిన మొత్తం ధాన్యం (మెట్రిక్ టన్నులలో) : 230.560

17 శాతం తెమతో కొనుగోలు కేంద్రములో వచ్చిన మొత్తం ధాన్యం (మెట్రిక్ టన్నులలో): 1423.280

కొనుగోలు చేసిన మొత్తం ధాన్యంలో మిల్లులకు రవాణా చేసిన పరిమాణం (మెట్రిక్ టన్నులలో) : 117.760

కొనుగోలు చేసిన మొత్తం ధాన్యంలో మిల్లులకు రవాణా చేసిన పరిమాణం (మెట్రిక్ టన్నులలో): 1267.440

కొనుగోలు చేసిన మొత్తం ధాన్యంలో మిల్లులకు రవాణా చేయని పరిమాణం (మెట్రిక్ టన్నులలో): 112.800

కొనుగోలు చేసిన మొత్తం ధాన్యంలో మిల్లులకు రవాణా చేయని పరిమాణం (మెట్రిక్ టన్నులలో) : 155.840

కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం నకు మద్దతు ధర చెల్లించిన రూపాయలు (కోట్లలో): 0

కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం నకు మద్దతు ధర చెల్లించిన రూపాయలు (కోట్లలో): 0.19

కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం నకు బోనసు చెల్లించిన రూపాయలు (కోట్లలో): 0

కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం నకు బోనసు చెల్లించిన రూపాయలు (కోట్లలో) : 0.00

కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసిన తార్పాలిన్ కవర్లు : 1220

కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసిన తార్పాలిన్ కవర్లు : 1843

కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసిన ఖాళీ బస్తాలు : 247500

కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసిన ఖాళీ బస్తాలు : 595248

అందుబాటులో ఉన్న తార్పాలిన్ కవర్లు: 2480

అందుబాటులో ఉన్న తార్పాలిన్ కవర్లు: 1857

అందుబాటులో ఉన్న ఖాళీ బస్తాలు : 1714306

అందుబాటులో ఉన్న ఖాళీ బస్తాలు: 2236557

ఆదేవిదంగా! జిల్లా యంత్రాంగం ఈ వానాకాలం 202526 సీజన్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు చర్య తీసుకొనుటకు నిశ్చయించినది. అదే విదంగా ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లాలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కేంద్రం టోల్ ఫ్రీ నెం. 9347416178 అదే విదంగా పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యాలయం,హైదరాబాద్ టోల్ ఫ్రీ నెం. 180042500333/1967 నకు ఫిర్యాదు చేయగలరు.




# భూ భారతి దరఖాస్తులు త్వరగా పరిశీలించాలి

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి నవంబర్( డిడి 9వార్త )**

భూ భారతి, సాధాబైనామా ధరఖాస్తుల పరిశీలనలో వేగం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహదేవపూర్ తహసీల్దార్ ను ఆదేశించారు. బుధవారం మహదేవపూర్ తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి, సాదా బైనామా ధరఖాస్తుల ను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పాల్గొన్నారు.

సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి, సాదా బైనామా ధరఖాస్తులను వేగవంతంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి ధరఖాస్తుపై స్పష్టమైన పరిశీలన నివేదిక ఉండాలని తిరస్కరణ జరిగితే, సవివరమైన కారణాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. పౌరులకు ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, భూ సంబంధిత ప్రజా సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ రామారావు, నాయబ్ తహశీల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణపై చైతన్యం కలిగి ఉండాలి

- **యువత గంజాయి మత్తులో ఎంజాయ్ చేయకండి**

**భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు**

భద్రాచలం, నవంబర్ 12 డిడి9 వార్త

డ్రగ్స్ నివారణపై ప్రతి ఒక్కరు చైతన్యం కలిగి ఉండాలని భద్రాచలం సీఐ నాగరాజు అన్నారు. బుధవారం భద్రాచలంలోని కేసీఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన డ్రగ్స్ పై చైతన్యం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత గంజాయి మత్తులో ఎంజాయ్ చేయొద్దని బ్రతుకుని నరకం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి గొప్పగా ఎదగాలని తల్లిదండ్రుల శ్రమను గుర్తించి చెడు వ్యసనాలకు బానిస కాకుండా జాగ్రత్త వహించాలని వారి శ్రమకు తగ్గ ఫలాన్ని అందించాలని విద్యార్థి దశ గొప్పదని క్రమశిక్షణగా చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ప్రతి ఒక్కరూ గంజాయి మహమ్మారికి దూరంగా ఉండి తమ జీవితాలను బంగారు భవిష్యత్తును పాడు చేసు



కోకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు గంజాయి ఎవరన్నా స్మగ్లింగ్ చేస్తూ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారిపైన కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. అనంతరం జరిగిన కళా ప్రదర్శనలో గంజాయి మత్తులో జీవితాలు ఎలా విచ్ఛిన్నం చేసుకున్నారో కళ్ళకు కట్టినట్లు పోలీస్ కళాబృందాలు వివరించాయని వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్, గడ్డం సుధాకర్ రావు, అలవాల రాజా కిష్టా శ్రీనివాసరావు వాల్మీకి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిర్ష ముండా జయంతి ఏర్పాట్లు లోటుపాట్లు లేకుండా ఘనంగా నిర్వహించాలి

- **ఐటీడీఏ పీవో బి. రాహుల్ వెల్లడి**

**భద్రాచలం, నవంబర్ 12 డిడి9 వార్త**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 19 మండలాలలో గుర్తించిన 131 ఆది సేవా కేంద్రాలలో నేటి నుంచి మూడు రోజుల పాటు జరిగే జన్ సున్వాయి సెషన్ మరియు బిర్ష్ ముండా జయంతి ఏర్పాట్లు లోటుపాట్లు లేకుండా ఘనంగా నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. బుధవారం నాడు తన చాంబర్ నుంచి టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిర్షా ముండ జయంతి కార్యక్రమాలు 19 మండలాలలోని 131 ఆదిసేవ కేంద్రాలలో నియమించబడ్డ ఐటీడీఏ నోడల్ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, సంబంధిత అధికారులతో కార్యక్రమంపై మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జన్ సున్వాయి శేషన్ మరియు బిర్ష ముండా జయంతి కార్యక్రమాలకు గిరిజన ప్రజాప్రతినిధులను, గిరిజన పెద్దలను మరియు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, కార్యక్రంలో భాగంగా ఇతర పథకాల సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు, మరియు గ్రామాలలో నిర్వహిస్తున్న సమీక్షలపై స్థానిక ప్రజల స్పందనలు ఎలా ఉన్నది తెలుసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఆది సేవా కేంద్రాలలో 15న భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఇతర గిరిజన స్వాతంత్ర్య వీరులకు పుష్పగుచ్ఛాలు సమర్పించి వారిని స్మరించుకోవాలని, స్వయం సహాయక సంఘాలు, యువజన సంఘాలు, ఆది కర్మయోగి కార్యకర్తలు మరియు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి తద్వార పురోగతి సాధించే విధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు.

# భద్రాచలం గిరిజన మహిళల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు!

- **ఇప్పపువ్వు లడ్డూలు, బర్ఫీ రుచిపై కేంద్రమంత్రి జోయల్ ఓరం ప్రశం**

**భద్రాచలం, నవంబర్ 12 డిడి9 వార్త**

భద్రాచలం ప్రాంతానికి చెందిన శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లియాబిలిటీ గ్రూప్‌కి చెందిన గిరిజన మహిళలు తయారుచేసిన ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ జోయల్ ఓరం సంస్థ ప్రతినిధులను కోరారు. న్యూఢిల్లీలో గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న 'ట్రైబల్ బిజినెస్ కాంక్లేవ్ 2025' లో భద్రాచలం ఐటీడీఏ తరపున ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఆయన ఈరోజు సందర్శించారు. మైక్రో, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ (ఎం.ఎస్.ఎం.ఈ) ద్వారా గిరిజన మహిళలు తయారుచేస్తున్న వివిధ రకాల ఉత్పత్తుల ప్రదర్శనలో భాగంగా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి వచ్చిన యూనిట్ మహిళలు తమ స్టాల్స్‌ను ఏర్పాటు చేసి అమ్మకాలు జరుపుకుంటున్నారు. భద్రాచలం ఐటీడీఏ స్టాల్‌ను పరిశీలించిన కేంద్రమంత్రి జోయల్ ఓరం, గిరిజన ఉత్పత్తుల ప్రయోజనాలను, వాటి తయారీ విధానాన్ని ఇతర రాష్ట్రాల ప్రతినిధులకు, ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ముఖ్యంగా, శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లయాబిలిటీ యూనిట్ మహిళలు ఇప్పపూలతో తయారుచేసిన లడ్డూలు, బర్ఫీ, టీ పొడి ఉత్పత్తులను కేంద్రమంత్రి తిలకించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా లడ్డూలు, బర్ఫీ, టీ పొడిని కొనుగోలు చేశారు. ఇప్పపువ్వుతో చేసిన లడ్డూలు, బర్ఫీ చాలా రుచికరంగా ఉన్నాయని ప్రశంసిస్తూ, మహిళలను అభినందించారు.ఆదివాసీ గ్రామాల్లో నివసించే గిరిజన మహిళలు ఎటువంటి కల్తీ లేకుండా ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి ఉత్పత్తులను కొనుగోలు చేసి, వారిని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిచేలా చూడాలని కేంద్రమంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో టి.సి. ఆర్.టి.ఐ ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ ఆఫీసర్ చరణ్, శ్రీమతి సున్నం సమ్మక్క, సున్నం ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.





# తిరుమంజన సేవ నిర్వహిస్తున్న దృశ్యం

- **నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు**
- **రామయ్య ఉత్సమూర్తులకు తిరమంజన సేవ**
- **అంతరాలయంలో అభిషేకం**

**భద్రాచలం, నవంబర్ 12 డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి బుధవారం తిరుమంజన సేవ నిర్వహించారు. బేడా మండపంలో ఉత్సవ మూర్తులకు సమస్త నదీ జలాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేయడంతో పాటు హారతి సమర్పించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యానం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు.

# మోటార్ వెహికల్ సవరణ చట్టం–2019 ప్రకారం కఠిన శిక్షలు

- **నిజామాబాద్ సీపీ పి.సాయి చైతన్య హెచ్చరిక**

**నిజామాబాద్, నవంబర్ 12 (డీడీ9 వార్త) :**

మద్యం మత్తులో వాహనం నడపడం కేవలం ట్రాఫిక్ ఉల్లంఘన కాదని, ఇది ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే తీవ్రమైన నేరమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై మోటార్ వెహికల్ సవరణ చట్టం-2019 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామని, మోటార్ వెహికల్ యాక్ట్ 1988 ప్రకారం సెక్షన్ 185 కింద డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి మొదటి సారి ₹2 వేల జరిమానా లేదా 6 నెలల వరకు జైలు శిక్ష లేదా రెండూ విధించేవారని, అదే మూడు సంవత్సరాల లోపు మళ్లీ పట్టుబడితే ₹3 వేల జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష



ఉండేదని ఆయన వివరించారు. ఇప్పుడు అమల్లోకి వచ్చిన మోటార్ వెహికల్ అమెండ్మెంట్ యాక్ట్-2019 ప్రకారం శిక్షలు మరింత కఠినమయ్యాయి. ఈ చట్టం ప్రకారం డ్రంకెన్ డ్రైవ్‌లో మొదటిసారి పట్టుబడిన వారికి ₹10వేలు జరిమానా లేదా 6 నెలల వరకు జైలు శిక్ష లేదా రెండూ విధించబడతాయని, రెండోసారి పట్టుబడిన వారికి ₹15వేలు జరిమానా లేదా 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రెండూ విధించబడుతుందని కమిషనర్ తెలిపారు. అంతేకాకుండా డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడం లేదా రద్దు చేయడం వంటి చర్యలు కూడా తీసుకోవచ్చని ఆయన చెప్పారు. తాగి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదం జరిగి ఎవరో మరణిస్తే భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 105 కింద కేసు నమోదు చేయబడుతుందని ఈ నేరానికి 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చని వెల్లడించారు. ప్రమాదంలో ఎవరికైనా గాయాలు జరిగినట్లయితే బీఎన్ఎస్ సెక్షన్ 110 కింద కేసు నమోదు చేసి 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా పడుతుందని పేర్కొన్నారు. పోలీసులు డ్రైవర్‌ను బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షించవచ్చని పరీక్ష చేయించడానికి నిరాకరించినా కూడా అదే సెక్షన్ కింద శిక్షించవచ్చని కమిషనర్ హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల కేవలం డ్రైవర్ ప్రాణమే కాదు, ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ పి. సాయి చైతన్య ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. మీ ప్రాణాన్ని, ఇతరుల ప్రాణాలను కాపాడే బాధ్యత ప్రతి డ్రైవర్‌దే అని తెలిపారు. ఈ చట్టం భయపెట్టడానికి కాదు, ప్రజల్లో అవగాహన పెంచి, రోడ్లపై భద్రతా వాతావరణం సృష్టించడమే ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

# సర్వే నెంబర్. తొమ్మిది.. భూమి ఎవరిది..??

- **అవినీతికి అడ్డగా మారిన రెవిన్యూ కార్యాలయం...**
- **ఏజెన్సీ భూములు మాయం..**
- **అక్రమ పట్టాలను రద్దు చేయాలి... గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి**

**నవంబర్ 12 డిడి9 వార్త వెంకటాపురం (నూగురు).**

ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో ప్రభుత్వ భూములు గిరిజనేతరుల కబంధ హస్తాల్లో ఉన్నాయని పూనెం సాయి ఆరోపించారు. వెంకటాపురం మండలం మరికాల సర్వేనెంబర్ 9 లో బడ గిరిజనేతరుల అక్రమ పట్టాలను రద్దు చేయాలని,జి ఎస్ పి ఆధ్వర్యంలో తాసిల్దార్ వేణుగోపాల్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ.షెడ్యూల్ ప్రాంతమైన వెంకటాపురం మరికాల (జెడ్) సర్వే నెంబర్ 9లో 1/70 చట్టానికి విరుద్ధంగా వలస బడా గిరిజనేతరులకు రెవిన్యూ అధికారులు ఎలా? పట్టాలు ఇచ్చారని ఆయన మండిపడ్డారు. అక్రమార్కులతో అవినీతి అధికారులు కూడా చేదోడు వాదోడుగా నిలుస్తూ ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆయన అన్నారు.దొడ్డి దారిన పట్టాలు పొందేందుకు గిరిజనేతరులు ప్రయత్నాలు చేస్తుంటే వారికి అధికారులు కూడా వత్తాసు పలుకుతూ ప్రభుత్వ భూములను వారి సొత్తు చేస్తున్నారని,అలా ఏజెన్సీ ప్రభుత్వ భూములు మొత్తం గిరిజనేతరుల కబంధహస్తాల్లోకి చేరుతున్నాయని ఆయన ఆరోపించారు. మరికాల జెడ్ రెవెన్యూ రికార్డు ఆధారంగా సర్వే నెంబర్ 9 లో ఉన్న భూమి మొత్తం ప్రభుత్వం పరిధిలో ఉండాలి,కానీ రెవిన్యూ అధికారుల చేతివాటంతో ప్రభుత్వ భూమిని గిరిజనేతరులకి వారసత్వ భూములుగా రెవిన్యూ అధికారులు చిత్రీకరించారని ఆయన వాపోయారు.ఈ సమస్యను పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్ విచారణ జరిపి అక్రమ పట్టాలు రద్దు చేయాలని,అలాగే భూమిలేని ఆదివాసులకు ఆ భూమిని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో పూర్తి వాస్తవ రికార్డ్ ఆధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.జి ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ,తదితరులు ఉన్నారు.







# శ్రీ విశ్వ జ్యోతి స్కూల్లో ఉత్సాహంగా క్రీడోత్సవాలు

**నవంబర్ 12 డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

మండలంలోని విద్యాసంస్థ శ్రీ విశ్వ జ్యోతి స్కూల్లో క్రీడోత్సవాల రెండవ రోజు ఉత్సాహంగా సాగింది. ఈ క్రీడలను స్కూల్ కరస్పాండెంట్ & ప్రిన్సిపల్ ఎస్. రామకృష్ణ ప్రారంభించారు. విద్యార్థుల్లో, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, "చదువుతోపాటు క్రీడల్లో కూడా పిల్లలు ముందంజలో ఉండాలి. మంచి శరీర దారుఢ్యం, చురుకైన మేధస్సు కలిగిన విద్యార్థులే సమాజానికి ఆదర్శంగా నిలుస్తారు" అని తెలిపారు. క్రీడా కార్యక్రమాల్లో స్కూల్‌కు చెందిన అందరూ టీచర్లు చురుకుగా పాల్గొని పిల్లలతో కలిసి ఆటలను ఉత్సాహంగా నిర్వహించారు. పిల్లల ఆనందం, ఉత్సాహం స్కూల్ ప్రాంగణం మొత్తాన్ని హర్షధ్వనులతో మార్మోగించింది.

నవంబర్ 14 — పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి (చిల్డ్రన్స్ డే) ని పురస్కరించుకుని ఈ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ మరియు టీచర్లు తెలిపారు. పిల్లలలో క్రీడాస్ఫూర్తి, జట్టు భావం, సానుకూల దృక్పథం పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని వారు చెప్పారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే... ఆరోగ్యం

- **వారం రోజులు చలిగాలులతో జాగ్రత్త..**

**నవంబర్ 12 డిడి9 వార్త వెంకటాపురం(నూగురు).**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదిర పరిధిలో గల వెంకటాపురం మండలం రంగరాజపురం సబ్ సెంటర్ మరియు బిసి మర్రిగూడెంలో మాత శిశు సంరక్షణ వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో గర్భవతులను మరియు బాలింతలను పరీక్షించడం జరిగింది. గర్భవతులకు బాలింతలకు.. తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని తెలిపారు. మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించి.. రోగులను నిర్ధారించి వారికి అవసరమైన నెలవారి ముందులను అందజే



యడం జరిగింది. ఈ వారం రోజులు చలి తీవ్రంగా ఉంటుందని.. బాలింతలు జాగ్రత్తగా ఉండాలని ఒంటినిండా దుస్తులను ధరించాలని పేర్కొన్నారు. మధుమేహం గుండెపోటు ,వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా కచ్చితంగా మందులు వాడాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలనే ఏటువంటి వ్యాధులు దరిచేరకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి భాస్కర్ తో పాటు హెచ్ .ఈ .ఓ కోటిరెడ్డి స్టాఫ్ నర్స్ స్వప్న, ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# సర్వజన హితం బిఎస్పీ నినాదం

- జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యండి.
- బహుజన ఉద్యమాన్నీ బలపరచండి.
- బహుజన్ సమాజ్ పార్టీతోనే బహుజన రాజ్యం సాధ్యం.
- బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు కొండా చరణ్ కుమార్

**చర్ల, నవంబర్ 12( డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో బుధవారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చెయ్యాలని అయన మండల



నాయకులకు తెలియజేశారు. వేలాది సంవత్సరాలుగా బహుజన సమాజం కనీసం మానవ హక్కులకు నోచుకోకుండా జంతువుల కంటే హీనంగా బ్రతుకులు వెల్లదీస్తున్న ఆనాటి కాలంలో మహాత్మ జ్యోతిబా పూలే నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల వరకు మహనీయులు చేసిన పోరాటాల ఫలితంగా భారత రాజ్యాంగాన్ని సాధించుకో గలిగామని ఆయన అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు భారత రాజ్యాంగం వల్ల మాత్రమే లబ్ధి పొందుతున్నారని నేడు కూడా అది ప్రమాదంలో పడిందని అన్నారు.మనం వెంటనే మేల్కొని మన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోనట్లయితే ఆ రాజ్యాంగం ద్వారా సాధించుకున్న ప్రజాస్వామ్య హక్కుల్ని కోల్పోయి మన సమాజం తిరిగి కట్టు బానిసత్వంలోకి నెట్టివేయబడుతుందని అన్నారు. మన రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి మరియు సామాజిక ప్రజాస్వామ్యాన్ని సాధించడానికి బహుజన సమాజ్ పార్టీ ఒక్కటే ఒంటరి పోరాటం చేస్తూ వస్తుందని అన్నారు. నేడు బహుజనులు అందరూ బిఎస్పీకి సహకరిస్తూ ఈ మహా ఉద్యమంలో భాగస్వాములు కావాల్సిన ఆవశ్యకత ఉన్నదని తెలిపారు. బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయావతి మాజీ ముఖ్యమంత్రి (యూపీ ) ఇచ్చిన (సర్వజన హితాయ సర్వజన సుఖాయ) అనే నినాదంతో ముందుకు సాగుతున్న బహుజన సమాజ్ పార్టీ ఉద్యమంలో మనమందరం భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా మాన్యవర్ కాన్సీరామ్ ప్రారంభించిన జన కల్యాణ్ దివాస్ ఆర్థిక సహాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఈ భృహత్తర కార్యక్రమంలో యావత్తు ప్రజానీకం భాగస్వాములై ఆర్థిక సహాయాన్నీ అందించి బహుజన ఉద్యమాన్ని మరింత బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ నియోజక వర్గ ఉపాధ్యక్షులు, చర్ల మండల ఇంచార్జ్ సామల ప్రవీణ్, పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, ప్రధాన కార్యదర్శి కొప్పుల రాంబాబు, కోశాధికారి భాష, కార్యదర్శి పంబి కుమారి, సోషల్ మీడియా ఇంచార్జి చెన్నం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు

- మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్

**తిరుమలాయపాలెం నవంబర్ 12 ( డి డి 9 వార్త )**

రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని ప్రభుత్వం కేటాయించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్ పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని పాతర్లపాడు జల్లేపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం కలకోట సంపత్ కుమార్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకుంటే 500 రూపాయలు బోనస్ అదనంగా వస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పవన్ కుమార్, జిపిఓ దీవెన ,సీసీ రాములమ్మ ,పోట్ల కిరణ్ జడల రమేష్ఆ,ర్ వెంకటరెడ్డి, దడిదల వెంకన్న, దివ్య శ్రీనివాస్, నరేష్ లింగయ్య, గుర్రాల రాముడు, శైలజ మౌనిక ఏటీఎం సంపత్ కుమార్ వివో ఏలు పాల్గొన్నారు.

# ఉత్సవాలు జరిగే వేదికను పరిశీలిస్తున్న ఏపీవో జనరల్ డేవిడ్ రాజు

**భద్రాచలం నవంబర్ 12 డిడి9 వార్త**

రాష్ట్ర పండుగగా భగవాన్ బిర్దా ముండా జయంతి కేంద్ర, రాష్ట్రమంత్రులు, ఉన్నతాధికారులు హాజరవుతారు ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు వెల్లడి భద్రాచలం, నవంబర్ 12 భగవాన్ బిర్షా ముండా జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నందున ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లతో పాటు జిల్లా అధికారులు, వివిధ ఆదివాసి సంఘాల ప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే ఈ కార్యక్రమంకు ఐటీడీఏ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం నాడు నెల 15న జరిగే భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాల కార్యక్రమం సందర్భంగా ఏర్పాట్లపై ఆయన ఐటీడీఏ యూనిట్ అధికారులతో కలిసి ఐ టిడి ఎ ప్రాంగణంలోని ఆదివాసి గిరిజన భవనమును పరిశీలించారు. అనంతరం తన చాంబర్లో యూనిట్ అధికారులతో జయంతి సందర్భంగా ముందస్తు ఏర్పాట్లు ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవాన్ బిర్దా ముండ జయంతి కార్యక్రమానికి వచ్చే ప్రముఖులకు ఆదివాసి గిరిజనుల సాంప్రదాయ ప్రకారము ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు, ఆదివాసి వంటకాలతో వారిని ఆనందింప చేసే విధంగా కార్యక్రమాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వచ్చే అతిధులకు మనమిచ్చే అతిథ్యంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. బిర్జా ముండ జయంతి నాడు ఆదివాసి గిరిజన సంఘాలు మరియు విద్యార్థిని విద్యార్థులచే ఘనంగా స్వాగతం పలికి మహనీయులకు శ్రద్ధాంజలి ఘటించి, సాంప్రదాయానికి సంబంధించిన సాంస్కృతిక నృత్యాలు ఏర్పాటు చేసి కనువిందుగా జరిగేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఎస్ ఓ భాస్కరన్, ఆర్ సిఓ గురుకులం అరుణకుమారి,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధు, డిఎం జీసీసీ సమ్మయ్య, ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏపీఓ పవర్ వేణు, డిఇ హరీష్, జేడియం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ పాల్గొన్నారు.



# నేడు రామప్ప కు మంత్రి సీతక్క

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూర్యనారాయణ

**డి డి 9 వార్త, వెంకటాపూర్ :**

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయానికి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క గురువారం రానుంది. రామప్ప పరిసరాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేపట్టిన ఉన్నారు. సీతక్క పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వెంకటాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర్యనారాయణ పిలుపునిచ్చారు.



# జుక్కల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

- పదిహేనేళ్లుగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిర్లక్ష్యం
- ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

**జుక్కల్, నవంబర్ 12(డిడి9 వార్త) :**

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బుధవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. జుక్కల్ మండలం మైభాపూర్ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, అలాగే బిజ్జల్వాడి గ్రామంలో రూ.29 లక్షల నిధులతో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ ,జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి నా



ప్రాధాన్యత ప్రతి గ్రామంలో రోడ్లు, త్రాగు నీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు విద్యా, వైద్య రంగాల అభివృద్ధిపై దృష్టి సారించనున్నాం అన్నారు.గత పదిహేనేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసిన హన్మంత్ షిండే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిర్లక్ష్యం చేశారని ఆయన విమర్శించారు. తదనంతరం, జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జుక్కల్ మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను పంపిణీ చేశారు.



## గిరిజన వీరుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా విద్యార్థుల వేషధారణ, జీవిత చరిత్ర వివరణ

**భద్రాచలం, నవంబర్ 12 (డిడి9 వార్త)**

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు, భగవాన్ బిర్సా ముండా గిరిజన వీరుడి జయంతిని పురస్కరించుకుని భద్రాచలంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 15న బిర్సా ముండా జయంతి ఉన్నందున, గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పోటీలు, మెడికల్ క్యాంపుల నిర్వహణలో భాగంగా ఈ ఆశ్రమ పాఠశాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ తెలిపారు. విద్యార్థుల చేత వివిధ రకాల మహనీయుల వేషధారణ చేయించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా, బిర్సా ముండా జీవిత చరిత్ర మరియు సంఘవిద్రోహ శక్తులతో ఆయన చేసిన పోరాటాన్ని వేషధారణల రూపంలో ప్రదర్శించి, విద్యార్థులకు ఆ చరిత్రను సులభంగా అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ వర్కర్స్ ప్రమాద బీమా బకాయిని చెల్లించాలి

**తిరుమలాయపాలెం నవంబర్ 12 ( డి డి 9 వార్త )**

గ్రామపంచాయతీ వర్కర్స్ ప్రమాద బీమా బకాయిని వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ కు రాష్ట్ర ప్రభుత్వము ప్రమాద బీమా కింద పోస్టల్ ద్వారా 520 రూపాయలు ప్రతి సంవత్సరము కార్మికులకు చెల్లించటం జరుగుతుంది కానీ ఈ ప్రమాద బీమా బకాయి రెండు నెలలుగా చెల్లించటం లేదు దీనివలన ఏ ఉద్దేశంతో అయితే ప్రభుత్వం ప్రవేశపెట్టిందో నీరు గారిపోతుందని బీమా బకాయి ఉన్నందు వల్ల చనిపోయిన కార్మికులకు భీమ వర్తించటం లేదని ఇప్పటికైనా

ఈ విషయంలో ప్రభుత్వం అధికారులు చొరవ అధికారులుతీసుకొని వెంటనే గ్రామపంచాయతీ వర్కర్స్ యొక్క పెండింగులో ఉన్న రెండు నెలల బీమా బకాయిని చెల్లించి ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమం లో ( సి ఐ టి యు )జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, జిల్లా ఉపేందర్వ, శపొంగు వీరన్న గ్రామపంచాయతీ వర్కర్స్ షేక్ పాష , షేక్ బషీర్, ఉప్పలయ్య, ఎల్లయ్య, శ్రీను గురవయ్య, ఉపేందర్, సంగయ్య, గోపి,శ్యాము, రవి తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పుల వలన వచ్చేటువంటి చీడపీడ తెగుళ్లు..

- **నివారణ చర్యలు తెలియజేసిన.. వ్యవసాయ ,ఉద్యానవన అధికారులు..**

**నవంబర్ 12 డిడి9 వార్త వెంకటాపురం (నూగురు).**

ఈరోజు వెంకటాపురం మండలంలో గల పాత్రపురం.. తదితర గ్రామాల్లో వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ అధికారులు క్షేత్ర స్థాయి లో మిర్చి పంట పరిశీలన చేసి వాతావరణ మార్పుల వల్ల వచ్చేటువంటి తెగుళ్ళు మరియు చీడ పీడల నివారణ చర్యలు మరియు జాగ్రత్తల గురించి వివరించారు.

**వివరాలు:**

ఆకుమచ్చ తెగులు : తేమతో కూడిన వాతావరణం, అధిక వర్షాలు పడుతున్నప్పుడు ఈ తెగులు ఉధృతి అధికంగా ఉంటుంది. ఈ తెగులు సోకితే ఆకులపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడి కొన్ని రోజులకు ఆకులు పండుబారి రాలిపోతాయి. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. + 1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ లేదా 2 గ్రా. పోషామైసిన్ 10 లీటర్ల నీటికి కలిపి



పిచికారి చేయాలి.

**తామర పురుగులు..**

రెక్కల పురుగులు ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చడం వలన ఆకుల అంచులు పైకి ముడుచుకుంటాయి. ఆకులు, పిందెలు రాగి రంగులోకి మారి పూత, పిందె నిలిచిపోతుంది. దీని నివారణకు ఎకరానికి 300 గ్రాములు ఎసిఫేట్ లేదా 400 మిల్లీ లీటర్లు ఫిప్రోనిల్ లేదా స్పైనోశాడ్ 75 మిల్లీ లీటర్లు ఆకులు అడుగుభాగం తడిచేలా పిచికారీ చేయాలి..

**కింది ముడుత (తెల్లనల్లి):**

తెల్లనల్లి పురుగులు ఆకుల రసాన్ని పీల్చడం వల్ల ఆకులు కిందికి ముడుచుకొని తిరగబడిన పడవ ఆకారంలో కనబడుతాయి. ఆకుల కాడలు సాగి ముదురు ఆకుపచ్చగా మారుతాయి. మొక్క ల పెరుగుదల ఆగిపోయి లేత ఆకులు ముద్దకడుతాయి. దీని నివారణకు ఎకరానికి డైకోఫాల్ ఒక లీటరు లేదా నీళ్లతో కరిగే గంధకం 600 గ్రాములు పిచికారీ చేయాలి. సింథటిక్ పైరిత్రాయిడ్ మందులు వాడకూడదు. నత్రజని ఎరువులను తగ్గించాలి. పైముడుత, కింది ముడుత ఉధృతి ఒకేసారి గమనిస్తే ఉధృతిని బట్టి ఎరానికి జోలోన్ 400మి. లీ. లేదా పెగాసెస్ 300 గ్రాములు లేదా క్లోరిఫెనాఫైర్ 400 మి.లీ. పిచికారీ చేసుకోవాలి.

**పేను బంక..**

పేనుబంక లేత కొమ్మలు ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చడం వల్ల పెరుగుదల తగ్గిపోతుంది. తీయ్యటి పదార్థాన్ని విసర్జించటం వలన చీమల్ని ఆకర్షిస్తుంది. ఆకులు, కాయలు నల్లటి మసిపూసినట్లుగా మారిపోతాయి. నివారణకు ఎకరానికి మిథైల్‌డెమటాన్ 400 మిల్లీ లీటర్లు లేదా ఎసిఫేట్ 300 గ్రాములు చేయాలి. పిల్ల పురుగులు, మొగ్గలు, పూత, పిందెలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది.. సరైన సమయంలో దీన్ని కనిపెట్టి నివారణ చర్యలు చేపట్టాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నవీన్ , ఉద్యాన అధికారి లావణ్య , రైతులు ధనరాజ్ మరియు వినోద్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శన ఏర్పాట్ల పరిశీలన

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 12 (డీడీ9 వార్త) :**

నిజామాబాద్ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్లను పరిశీలించేందుకు జిల్లా సైన్స్ అధికారి గంగ కిషన్, బోధన్ మండల విద్యాధికారి నాగయ్య తమ బృందంతో కలిసి బోధన్‌లోని విజయ మేరీ ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జరుగబోయే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు, ప్రదర్శన స్థలాల కేటాయింపు, విద్యార్థుల స్టాల్స్, సాంకేతిక సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. అధికారులు నిర్వాహక కమిటీ సభ్యులతో సమావేశమై, కార్యక్రమం సజావుగా సాగేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ నెల 23, 24, 25 తేదీలలో జిల్లా స్థాయి విద్యా-వైజ్ఞానిక ప్రదర్శన విజయ మేరీ పాఠశాలలో నిర్వహించబడనుదని, జిల్లాలోని వివిధ మండలాల నుంచి విద్యార్థులు పాల్గొననున్నారని తెలిపారు. విద్యార్థులు తమ సృజనాత్మక ప్రతిభ, సాంకేతిక విజ్ఞానం,



శాస్త్ర అవగాహనను ప్రదర్శించేందుకు ఇది ఒక వేదికగా ఉండనుందని అధికారులు తెలిపారు.

## కొనుగోలు సెంటర్ అడుగుతే అక్రమ కేసులు పెట్టడం సరికాదు

- **ప్రశ్నించిన రైతులను నాయకులను అరెస్టు చేయడం అధికారులకు అధికారం ఎవరిచ్చారు**
- **అఖిల భారత ఐక్య రైతు సంఘం కార్యదర్శి రాజు**

**మణుగూరు/ గుండాల నవంబర్ 12 డి డి 9 వార్త (ప్రతినిధి)**

వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అడుగుతే అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని, ప్రశ్నించిన రైతులను నాయకులను నిర్బంధించడం అరెస్టు చేయడం పట్ల అధికారులకు అధికారం ఎవరిచ్చారని మండల ఏఐయుకేఎస్ కార్యదర్శి తెల్లం రాజు బుధవారం తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కొమరారం



మండలంలో మొక్కజొన్న కొనుగోలు సెంటర్ పెట్టాలని అడిగిన రైతులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని,అదే నేరమైతే రైతే రాజని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవితి ప్రేమతో ప్రగల్బాలు పలకడం ఎంతవరకు వాస్తవమని వారుప్రశ్నించారు. మొక్కజొన్నలకు క్వింటాకు 2400 రూపాయలను కేటాయించాలని, రైతులు యూరియా కొరతతో ఇబ్బందులుపడి మొక్కజొన్న పంటను పండించిన తరుణంలో రైతులు వచ్చిన ధరకు విక్రయిద్దామని అనుకుంటే ఇల్లందు మండలంలో ఇల్లందు ఏజెన్సీ ప్రాంతంలో వందల క్వింటాల మొక్కజొన్న ఉత్పత్తి అవుతుందని పేర్కొన్నారు.దళారులు వ్యాపారులు రైతులను అడ్డంగా క్వింటా మొక్కజొన్నలకు ఇష్టం వచ్చినట్లు రేట్లు పెట్టి నిలువుదోపిడి జరుగుతుంటే వ్యవసాయ అధికారులు కళ్ళుండి చూడలేని కబోదుల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కొమరారంలో ప్రభుత్వం మొక్కజొన్నల కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయాలని, కొమరారం రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించాలని వెళ్లడంతో రైతులపై అక్రమ కేసులు పెట్టడం ఇదేనా రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వమాని ఎద్దేవా చేశారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అడిగిన రైతులపై కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంఘం అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు....

DD9 వార్త
తెలుగు దినపత్రిక
DD9 Vartha
గురువారం
13-11-2025



## కళ్యాణ లక్ష్మి పథకంలో లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలి: ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి డిమాండ్

**నిజామాబాద్, నవంబర్ 12 (డీడీ9 వార్త) :**

బాల్కొండ నియోజకవర్గానికి చెందిన 223 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మంజూరు చేశారు. వేల్పూర్ (87), భీంగల్ (104), ఏర్గట్ల (32) మండలాలకు సంబంధించిన కొత్త దరఖాస్తులపై ఆయన సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు రూ. లక్ష చెక్‌తో పాటు తులం బంగారం కూడా అందించాలని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెక్కులు అందుకున్న లబ్ధిదారులందరికీ కూడా ఈ తులం బంగారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యతని ఆయన గుర్తు చేశారు.

# ఆదివాసీ హక్కుల సాధనే ధ్యేయం

- **ఆదివాసీల పై అటవీ అధికారుల దాడి హేయమైన చర్య : బీజేపి మండల అధ్యక్షుడు నూప రమేష్**

**చర్ల, నవంబర్ 12 (డిడి 9 వార్త)**



భారతీయ జనతా పార్టీ చర్ల మండల ప్రధాన కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబా ఫహీం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం లో మండల అధ్యక్షులు నూప రమేష్ అధ్యక్షత వహించి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ బీజేపీ పార్టీ కేంద్రంలో ప్రజలకు ఉపయోగకరమైన పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ పథకాల పై ప్రజలకు మరింత అవగాహన కల్పించి ఎక్కువ మంది ఉపయోగించుకునే విధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని అయన అన్నారు. పార్టీ లో సీనియర్, జూనియర్ అనే తారతమ్యం లేకుండా ప్రతీ కార్యకర్త పార్టీ శ్రేయస్సు కోసం పని చేయాలన్నారు. స్థానిక సమస్యల సాధనకు శక్తి వంచన లేకుండా కృషి చేయడానికి కార్యకర్తలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా మండలం లో నవంబర్ 7న తిమ్మిరి గూడెం గ్రామం లో ఆదివాసీల పై ఫారెస్ట్ అధికారుల దాడి ని ఆయన ఖండించారు. దశాబ్దాల నుండి ఆదివాసీలు సేద్యం చేస్తున్నా భూములలో కందకాలు తవ్వడాన్ని అయన తప్పుపట్టారు. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం ప్రతి ఆదివాసీ కుటుంబం పది ఎకరాల వరకు పోడు భూమి సాగుచేసు కోవటానికి అర్హులు అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై స్పందించి సాగులో ఉన్న పోడు భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల కార్యదర్శులు ముత్తారం శ్రీనివాస చారి, కుప్ప మాధవరావు, బందా మధు, మండల ట్రెజరర్ మడి శంకర్, పి. వినయ్, మండల ఎంపీటీసీ ఇంచార్జ్ సిరియం ధర్మరాజు, యంబడి హరినాథ్, పూనెం సుబ్బారావు, చుక్క శివ, ఎర్రం నాని, పోడియం జోగారావు తదితరులు పాల్గొన్నారు



## అందెశ్రీ మృతికి విద్యా వికాస్ కళాశాలలో సంతాపం

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 12 (డీడీ9 వార్త) :**

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ ఆకస్మిక మృతికి సంతాపం తెలుపుతూ..పంప సాహితీ పీఠం వారి ఆధ్వర్యంలో బోధన్ లోని విద్యా వికాస్ కళాశాలలో బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటానికి సంతాప సూచకంగా మౌనం పాటించి, ఆయన సాహితీ సేవను కొనియాడుతూ 'అక్షర నీరాజనం' సమర్పించారు. అందెశ్రీ పేదరికం నుండి స్వయంకృషితో ఎదిగి, తన పాటల ద్వారా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారని, ఆయన మరణం సాహితీ లోకానికి తీరని లోటని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ శ్రీనివాస్, పీఠం అధ్యక్షులు పురాణే అజయ్ కుమార్, గౌరవాధ్యక్షుడు రాజేశ్వర్, మహిళా అధ్యక్షురాలు కాట్రగడ్డ భారతి, కార్యదర్శులు ప్రభాకర్, మొగలిస్వామి పాల్గొన్నారు.

# బి సి ల ధర్మ పోరాట దీక్ష

**మణుగూరు/నవంబర్12 (డీడీ 9వార్త) :**

బిసి లకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో42%రిజర్వేషన్ అమలు చేయాలని ,ఇందుకోసం రాజ్యాంగ సవరణ చేయించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర బిసి జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయి.

ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో నవంబర్ 13వ తేదీ (గురువారం) న "బిసి ల ధర్మ పోరాట దీక్షలు విజయవంతంగా నిర్వహించడానికి అన్ని వర్గాల బిసి నాయకులు,సంఘాలు, విద్యార్థులు, యువకులు, మహిళా బిసి సంఘాలు, ఉద్యోగ సంఘాలు అందరూ ఏకమవ్వాలని కోరుతున్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ జేఏసీ నాయకులు, పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బిసి ప్రజలందరూ మణుగూరు మండలం లో జరిగే ఈ దీక్ష లో పాల్గొని విజయవంతం చేయాలని ప్రత్యేక పిలుపునిచ్చారు.

ఇట్లు
బిసి జేఏసీ
మణుగూరు మండలం




## డ్రంక్ & డ్రైవ్ పై 52 మందికి శిక్షలు

కామారెడ్డి జిల్లాలో మద్యం సేవించి వాహనం నడిపిన 52 మంది పై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. ఈ వారిలో 3 మంది కామారెడ్డి, దేవునిపల్లి, మచారెడ్డి పోలీస్ స్టేషన్ల లో ఉన్నవారికి ఒక్కరోజు జైలు శిక్ష విధించబడింది మరియు 1,000 జరిమానా కరారు చేశారు. మిగతా 49 మందికి 54,000 జరిమానా విధించినట్టు పోలీస్ అధికారులు చెబుతున్నారు, మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకంగా మారుతుంది, కాబట్టి ప్రతి డ్రైవర్ సురక్షితంగా రోడ్లపై ప్రయాణించాలన్నారు. సురక్షిత డ్రైవింగ్ మనందరి బాధ్యతని గుర్తు చేసుకుంటూ, ఈ చర్యలు స్థానికులకి శిక్షణగా ఉంటాయని పేర్కొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల పండిట్, వ్యాయామ ఉపాధ్యాయులను అప్గ్రేడ్ చెయ్యాలి

- **--టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు.. పాల ఉప్పస్వామి, పల్లె నాగరాజు.**

**ఏటూరునాగారం నవంబర్12 డీడీ 9వార్త**



గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న తెలుగు,హిందీ పండితుల మరియు వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను ఉన్నతీకరించి, పదోన్నతుల ఇవ్వాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల ఉప్పస్వామి, పల్లె నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం ఆశ్రమ పాఠశాల సమస్యల పరిష్కారం కోసం టీపీటీఎఫ్ తీసుకున్న మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు బడుగు రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మరియు బాలుర ప్రాథమికొన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ విద్యారంగం, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు పాలకుల దృష్టికి తీసుకోని పోయిన పరిష్కారానికి నోచుకోవడం లేదు అన్నారు. అందుకే టీపీటీఎఫ్ నవంబర్ 12,13వ తారీకులలో పాఠశాల స్థాయిలో, 24 వ తారీకునాడు ఐటిడీఏ కార్యాలయం ముందు, డిసెంబర్ 12వ తారీకు నాడు హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు మూడు దశల పోరాట కార్యక్రమం తీసుకోవడం జరిగింది అన్నారు. పండితులతో పాటు గిరిజన పాఠశాలలో పని చేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ (సీఆర్ టి) లను రెగ్యులరైజ్ చేసి, కనీసవేతనం చెల్లించి ప్రతి నెల ఒకటవ తారీకు నాడు వేతనాలు చెల్లించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూక్యా సారంగపాణి, మండల ఉపాధ్యక్షులు కనుగంటి సతీష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# డోంగ్లీ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**జుక్కల్, నవంబర్ 12(డిడి9 వార్త) :**

డోంగ్లీ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని బుధవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక పాత్రికేయులతో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమైనది. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయులు వంతు ఎంతో విలువైనది అన్నారు.అలాగే, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంలో మీడియా సహకారం అవసరమని ఎమ్మెల్యే గారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అభివృద్ధి పనుల సమీక్ష

**కామారెడ్డి,నవంబర్ 12(డిడి9 వార్త) :**

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల అభివృద్ధి అధికారులతో (MPDOలు) సమీక్షా సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, జడ్పీ సీఈవో చందర్, DRDO సురేందర్, DPO మొగిలి ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశంలో గ్రామీణ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల నిర్మాణం వంటి అంశాలపై చర్చ జరిగింది. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం, MGNREGS కింద చేపట్టిన పనులు, ఇసుక పోత భూమి అభివృద్ధి, నర్సరీలు, పన్ను వసూలు, విపత్తు నిర్వహణ, కార్మిక సమీకరణ వంటి రంగాల్లో పురోగతి సమీక్షించబడింది.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మండల అభివృద్ధి అధికారి సమయపాలనతో పనులు పూర్తి చేయాలి మరియు నాణ్యమైన సేవలు ప్రజలకు అందించడానికి కృషి చేయాలి అని సూచించారు. పేదలకు సంబంధించిన సంక్షేమ పథకాలు ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి చేరుకోవాలి అని కూడా చెప్పారు.

అందులో అదనంగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం మార్కెట్ వర్క్ ఇన్ ప్రోగ్రెస్, చెకర్స్ ప్రోగ్రెస్, కన్వర్జెన్స్ వర్క్స్, IHHLS, DSR, పన్ను వసూలు పురోగతి, SERP కార్యక్రమాల అమలు షెడ్యూల్ పై సమీక్ష నిర్వహించి గ్రామ స్థాయి అధికారులతో సమన్వయం సాధించాలని ఎంపీడీఓలకు సూచన ఇచ్చారు. సమావేశంలో DRDA, SERP, MGNREGS, వ్యవసాయ, అటవీ, రెవెన్యూ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# బోధన్ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో మౌలానా ఆజాద్ జయంతి వేడుకలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 12 (డీడీ9 వార్త) :**

భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా పాండు ఫారమ్‌లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో బుధవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన విజిలెన్స్ అధికారి మహమ్మద్ జియాద్, ముఫ్తీ విద్యార్థినులకు విద్య యొక్క ఆవశ్యకతను వివరంగా తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థినులు అన్ని రంగాలలోనూ చురుగ్గా పాల్గొని, విజయం సాధించాలని వారు సూచించారు. విద్యార్థులు కేవలం మార్కులు సాధించడం కాకుండా, పరిపూర్ణ వ్యక్తిత్వంతో ఎదగాలని ఉద్బోధించారు. ప్రిన్సిపాల్ శ్రీమతి పద్మజ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు సాధించిన విజయాల గురించి, ప్రగతి గురించి విద్యార్థినుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ విజయాలు విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, విద్యార్థినులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ లో ప్రోటోకాల్ రగడ

**బజార్ హత్నూర్,నవంబర్ 12 (డి డి 9వార్త):**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం జరిగిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంను రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేశారు. వచ్చిన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంను ఉద్దేశించి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతున్న క్రమం లో వేదిక పైన పలువురు బిఆర్ఎస్ నాయకులు కూర్చొని ఉండడంతో అక్కడే ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రోటోకాల్ అంశాన్ని లేవ నెత్తారు. దీంతో ఇరు పార్టీల నేతలు ఒకరినొకరు దుమ్మెత్తి పోసుకున్నారు. అనంతరం తోపులాట జరిగి ఒకరినొకరు నెట్టుకున్నారు. పరిస్థితిని గమనించిన పోలీసులు ఇరు పార్టీల నేతలను సముదాయించి గొడవ సద్దుమణిగేలా చేశారు. అనంతరం ఇరు పార్టీల నేతలు తగ్గేదే లేదని వెనుకడుగు వేయక. తదనంతరము ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించి అక్కడే నినాదాలు చేశారు. ఇరు పార్టీల నేతల గోడవలతో ఉద్రిక్త పరిస్థితి నెల కోనగా అక్కడికి వచ్చిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తలలు పట్టుకున్నారు.



# కామారెడ్డి జిల్లా మహిళా సమైక్య ఉత్పత్తుల లోగోను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

**కామారెడ్డి,నవంబర్ 12(డిడి9 వార్త) :**

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం తన కార్యాలయంలో కామారెడ్డి జిల్లా మహిళా సమైక్య ఉత్పత్తుల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా సమాఖ్య ద్వారా ఆయుర్వేద ఉత్పత్తుల మార్కెటింగ్ ద్వారా జిల్లా మహిళల ఆర్థిక శక్తిని పెంపొందించడమే ఈ ప్రయత్న లక్ష్యమని అన్నారు.ఆరోగ్యం, ఆదాయం, ఆనందం అనే నినాదంతో కామారెడ్డి మహిళా శక్తి బ్రాండ్ ద్వారా ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి జిల్లా సమైఖ్య మండల సమాఖ్యలు ముందుకు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ వివరించిన విధంగా, ఈ బ్రాండ్ ద్వారా గ్రామీణ మహిళలకు ఉపయోగపడే నిత్యవసర వస్తువులను ఏకసారిగా 8 రకాల ఆయుర్వేద ఉత్పత్తులను కిట్టుగా రూపొందించి, కేవలం 300/ రూపాయలలో మహిళా సంఘ సభ్యులకు అందించడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఈ విధంగా, మహిళల ఆర్థిక స్వరాజ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. కామారెడ్డి మహిళా శక్తి బ్రాండ్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని రకాల ఉత్పత్తులతో మహిళలు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో DRDO M. సురేందర్, అదనపు DRDO K.P. విజయలక్ష్మీ, జిల్లా సమాఖ్య OB సభ్యులు రాజమణి, లక్ష్మి, EC సభ్యులు, DPMలు, APMలు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో ఎన్నికల సమీక్షా సమావేశం

**కామారెడ్డి,నవంబర్ 12(డిడి9 వార్త) :**

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బూత్ లెవల్ ఏజెంట్ల (BLA) నియామకం, స్పెషల్ ఇంటెన్సివ్ రీవిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ (SIR) కార్యక్రమం, ఓటర్ అవేర్నెస్ మరియు ఎథికల్ ఓటింగ్ అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీకి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లను వెంటనే నియమించి, ఓటరు జాబితా సవరింపు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు జాబితాలో ఉండేలా, తప్పులు లేకుండా సవరించేందుకు బూత్ లెవల్ ఏజెంట్లు సమన్వయం చేయాలని ఆయన సూచించారు.అలాగే, ఓటర్లలో అవగాహన పెంపొందించేందుకు, ఓటు హక్కు పవిత్రతను కాపాడేందుకు మరియు ఎథికల్ ఓటింగ్ పై ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. యువత, మహిళలు, అలాగే కొత్తగా అర్హత పొందిన ఓటర్లు తప్పనిసరిగా తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఎన్నికల విభాగ అధికారులు మరియు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.





# వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకులు , దుప్పట్లు పంపిణీ చేసిన మంత్రీ సీతక్క

**తాడ్వాయి (నవంబర్ 12 డిడి 9వార్త ) :-**

తాడ్వాయి మండలంలోని జలగలంచ గుత్తి కోయ గూడెంలోని వరద ప్రభావిత ప్రాంతాలకు చెందిన 40 కుటుంబాలకు హైద్రాబాద్ కి చెందిన కాఫీడ్ సంస్థ వారి సహకారంతో గుత్తికోయ గూడల్లోని ప్రజలకు నిత్యావసర సరుకులు,దుప్పట్లు రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క గారు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ జలగలంచ ప్రాంత 4 గుత్తి కోయ గుడాలకు నిత్యావసర సరుకులు అందిస్తున్నందుకు కాఫీడ్ సంస్థ వారిని అభినందించారు ఈ సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , అడిషనల్ కలెక్టర్ ,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరైం లచ్చు పటేల్ , తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ,స్థానిక ఎమ్మార్వో ,అధికారులు పాల్గొన్నారు.





# శ్రీవిద్య స్కూల్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- **శ్రీ విద్య స్కూల్ ను సీజ్ చేయాలి -- పిడిఎస్‌యు డివిజన్ అధ్యక్షులు మునిగేలా శివ ప్రశాంత్ డిమాండ్**

**భద్రాచలం, నవంబర్ 12 (డీడీ9 వార్త)**

భద్రాచలం కూనవరం రోడ్డులోని శ్రీవిద్య స్కూల్‌లో రెండవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిపై టీచర్ చేయి చేసుకోవడం వలన విద్యార్థికి గాయమైంది. ఈ ఘటనను పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షులు మునిగేల శివ ప్రశాంత్ తీవ్రంగా ఖండించారు. చిన్న పిల్లలకు బాధ్యతగా, ఓపికతో విద్య బుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు సహనం కోల్పోయి రెండవ తరగతి చదువుతున్న విద్యార్థిపై చేయి చేసుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. విద్యార్థిని కొట్టిన టీచర్‌పై ఎస్సీ, ఎస్టీ



అట్రాసిటీస్ కింద కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మునిగేల శివ ప్రశాంత్ డిమాండ్ చేశారు.

టీచర్ కొట్టడం వల్ల భయపడిన విద్యార్థి స్కూల్‌కు వెళ్లడానికి నిరాకరిస్తుండడంతో ఆగ్రహించిన విద్యార్థి తల్లిదండ్రులు, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకులు కలిసి బుధవారం పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు.విద్యార్థిని కొట్టి ఇంటికి పంపిన తర్వాత తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవడం, మరుసటి రోజు సీసీ ఫుటేజీ అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్‌పై, ఏజీఎంపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అలాగే బాధ్యతారహితంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, వెంటనే డీఈవో, ఎంఈవో సహా విద్యాశాఖ అధికారులు స్పందించాలని కోరారు.ఈ విషయం పై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తక్షణమే శ్రీవిద్య స్కూల్‌ను సీజ్ చేయాలని పీడీఎస్‌యూ నాయకులు విజ్ఞప్తి చేశారు. విద్యార్థి తల్లితండ్రులు స్కూల్ యాజమాన్యంపై, టీచర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.



# గుర్తింపు లేని సంఘాల గేట్ మీటింగ్‌లకు చెక్!

- **అధికారులపై దూషణలతో ఉత్పత్తికి విఘాతం – సింగరేణి యాజమాన్యం ఘాటు హెచ్చరిక**

**పెద్దపల్లి, నవంబర్ 12(డిడి9 వార్త)**

సింగరేణి కంపెనీలో అమలులో ఉన్న ఇండస్ట్రియల్ రిలేషన్స్ పాలసీ ప్రకారం గుర్తింపు పొందిన సంఘం కే గేట్ మీటింగ్ నిర్వహించే హక్కు ఉందని, ఇతర సంఘాలు లేదా వ్యక్తులు నిర్వహించే గేట్ మీటింగ్‌లు చట్టవిరుద్ధమని సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది.

జీడీకే2 ఇంక్లైన్ (ఆర్జీ1 ఏరియా) లో నవంబర్ 11న నిర్వహించిన గేట్ మీటింగ్, ధర్నాకు ఎటువంటి అర్హత లేదని



యాజమాన్యం ప్రకటించింది. ఉత్పత్తి కార్యకలాపాలకు విఘాతం కలిగించడం, అధికారులను దూషించడం వంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకూడదని హెచ్చరించింది. సింగరేణి సంస్థ పారదర్శకంగా, కంపెనీ నియమ నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకుంటూ




పనిచేస్తున్నది. అయితే కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంస్థ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. జూలై 2024లో గని ప్రమాదంలో గాయపడ్డ తూడి సంపత్ అనే కార్మికుడు గత 15 నెలలుగా సిక్ రోల్స్ లో ఉండి, పూర్తిగా కోలుకున్న తర్వాత చీఫ్ మెడికల్ ఆఫీసర్, కొత్తగూడెం గారి వైద్య పరీక్షల ఆధారంగా విధులకు ఫిట్‌గా తేలినట్లు తెలిపింది. ఈ నిర్ణయంలో ఎటువంటి ఒత్తిడి, అన్యాయం జరగలేదని స్పష్టంగా తెలియజేస్తున్నాము. కాబట్టి హెచ్‌ఎంఎస్ నాయకులు అనవసర ఆరోపణలు మానుకోవాలి అని యాజమాన్యం పేర్కొంది.



# మారుతి వెహికల్ లాంచ్ చేసిన ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు

**బాన్సువాడ, నవంబర్ 12(డిడి9 వార్త) :**

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మారుతి సుజుకి షోరూంలో నేడు మారుతి విక్టోరియాస్ అనే కొత్త ఫోర్ వీలర్ వెహికల్‌ను తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ఘనంగా లాంచ్ చేశారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ,ఈ వెహికల్ లగ్జరీ ఫీచర్స్‌తో పాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే రీతిలో ధరలు నిర్ణయించబడినాయి అని పేర్కొన్నారు. అనంతరం ఆయన స్వయంగా వెహికల్‌లో ప్రయాణించి దాని ఫీచర్స్‌ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ మాజీ ఎంపీపీ ఎజాస్, పొతంగల్ మాజీ ఎంపీపీ పవన్, బోడా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# తేమశాతాన్ని పరిశీలించి లారీల ద్వారా మిల్లుకు వెంటనే తరలించాలి

- **వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి,నవంబర్ 12(డిడి9 వార్త) :**

జిల్లా కేంద్రంలోని నర్సంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయించి లారీల ద్వారా మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం చెక్ చేయడం, ప్రతిరోజూ మండల మరియు సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇప్పటివరకు



కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణంపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు.ట్యాబ్ ఎంట్రీలను పెండింగ్ ఉంచకుండా, ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరను అందిస్తూ,

ఏగ్రేడ్ వరికి క్వింటాలుకు ₹2,389,సాధారణ రకానికి ₹2,369,తో పాటు సన్న రకానికి అదనంగా ₹500 బోనస్ అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైట్ కోట్ సెరిమనీ – కడవెరిక్ ఓత్ కార్యక్రమాలు

**కామారెడ్డి,నవంబర్ 12(డిడి9 వార్త) :**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో MBBS మొదటి సంవత్సరం 100 మంది విద్యార్థుల కోసం వైట్ కోట్ సెరిమనీ మరియు కడవెరిక్ ఓత్ కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, నూతన విద్యార్థులకు వైట్ కోటులను అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ — వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది. విద్యార్థులు నైతిక విలువలు, క్రమశిక్షణ, సేవాభావం వంటి లక్షణాలతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని సూచించారు. కళాశాల నిర్వహణ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. వాల్య (MS), వైస్ ప్రిన్సిపాల్ డా. S. M. V. కుమారి, హీరమాన్ (అసిస్టెంట్ డైరెక్టర్-అడ్మినిస్ట్రేషన్), అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పనులు వేగవంతం చేయాలి

- **నాణ్యతా ప్రమాణాలను పాటించాలి**
- **జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి,నవంబర్ 12(డిడి9 వార్త) :**

జిల్లా కేంద్రం దేవునిపల్లిలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల క్యాంపస్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

కలెక్టర్ ప్రధాన కళాశాల భవనం, బాలికల హాస్టల్, బాలుర హాస్టల్, డైనింగ్ హాల్ తదితర భవనాలను స్వయంగా సందర్శించి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. వైద్య కళాశాలకు అవసరమైన తాగునీటి వసతుల కోసం మిషన్ భగీరథ మరియు మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, అన్ని నిర్మాణ పనులను మార్చి నాటికి నాణ్యతతో పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు .ఈ సందర్శనలో అదనపు కలెక్టర్ మధు మోహన్, R&B ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మోహన్, మున్సిపల్ కమిషనర్ కామారెడ్డి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# మైనర్ యువతను టార్గెట్ చేస్తున్న స్మోకింగ్ జోన్ కేఫేలు

- **వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ డిమాండ్**

**పెద్దపల్లి, నవంబర్ 12(డిడి9 వార్త)**

పారిశ్రామిక ప్రాంతంలో మైనర్ యువతనే టార్గెట్ చేసుకుంటూ విచ్చలవిడిగా "కేఫే" పేరుతో స్మోకింగ్ జోన్ సెంటర్లను నడుపుతున్నారని, వీటి మీద తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ గోదావరిఖని టౌన్ కమిటీ బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఎ.సి) జె. అరుణశ్రీ కి వినతిపత్రం సమర్పించింది.

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్, పట్టణ కార్యదర్శి అట్ల శివకుమార్, నాయకులు సూర్య మాట్లాడుతూ...

పారిశ్రామిక ప్రాంతం ఒకవైపు కాలుష్యం, మరోవైపు కలుషిత పదార్థాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, ఇప్పుడు స్మోకింగ్ జోన్ సెంటర్ల పేరుతో మైనర్లను మత్తు వ్యసనాల వైపు నెడుతున్నారు అన్నారు. అలాగే ఈ కేఫేల యజమానులు మైనర్ పిల్లలనే తక్కువ జీతాలకు పెట్టుకొని సెంటర్లను నడపడం మరింత ఆందోళన కలిగిస్తున్నదని పేర్కొన్నారు.





వెంటనే మున్సిపల్ అధికారులు, వన్ టౌన్ పోలీసులు సంయుక్తంగా చర్యలు తీసుకొని మైనర్ యువత ఆరోగ్యాలను కాపాడాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

# జి.ఎం కాలనీలో చెత్త తొలగింపు

- **1- ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద దుర్గంధానికి స్వస్తి**
- **డిడి9 వార్త కు కదిలిన యంత్రాంగం**
- **కమిషనర్ జె.అరుణ శ్రీ ఆదేశాలు కదిలిన సింగరేణి పారిశుద్ధ్య విభాగం**

**పెద్దపల్లి, నవంబర్ 12(డిడి9 వార్త)**

డిడి9 వార్త చెత్త...బురద.. చీకటిలో ప్రజల ప్రయాణం! అధ్వాన్నంగా మారిన 1 ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు వార్తకు స్పందించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మరియు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ ఆదేశాల మేరకు జి.ఎం కాలనీ, జి.డి.కె 1ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద పేరుకు పోయిన చెత్తను బుధవారం సింగరేణి పారిశుద్ధ్య విభాగం సిబ్బంది తొలగించారు.



## చెత్త.. బురద.. చీకటిలో ప్రజల ప్రయాణం!

- అధ్వాన్నంగా మారిన 1-ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జ్ రోడ్డు
- లైట్లు వెలగవు.. రోడ్డు బురదలో మునిగింది
- సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంపై సిపిఐ,

పెద్దపల్లి, నవంబర్ 11 (డీడీ9 వార్త):

సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని జిడికె 1ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జ్ రోడ్డు పూర్తిగా అధ్వాన్న స్థితికి చేరింది. రోడ్డు పక్కన చెత్త కుప్పలు, రోడ్డు మీద బురద నీరు, రాత్రిపూట వెలగని లైట్లతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడు ... నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ. గౌస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రోడ్డు శుభ్రంగా ఉండే విధంగా వెంటనే ఆర్జీ-1 యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా 8 ఇంక్లైన్ కాలనీకి వెళ్లే ప్రధాన నీటి పైపులు లీక్ అవడంతో రోడ్డు అంతా బురదగా మారిందని, దీని వల ... గురయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రోడ్డు పక్కన చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాత్రిపూట లైట్లు వెలగకపోవడం వల్ల ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

ఇటు క్వార్టర్లు, అటు బొగ్గు గని ఉన్న ప్రాంతం కావడంతో సింగరేణి సంస్థ ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ జరుగుతుంది. కొంతకాలంగా మోరీ వద్ద చెత్త పేరుకు పోయి దుర్వాసన వ్యాపిస్తుందని స్థానికుల ఫిర్యాదులపై కమిషనర్ వెంటనే స్పందించారు. ఆమె ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ అధికారులు సింగరేణి పారిశుద్ధ్య విభాగంతో చర్చించి వెంటనే శుభ్రత చర్యలు చేపట్టారు.

అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ... ఈ ప్రాంతం ద్వారా జనగామ గ్రామానికి వెళ్లే రహదారి రోజూ రద్దీగా ఉంటుంది. రాత్రివేళల్లో చీకటి ఉండకుండా సింగరేణి ద్వారా వీధిదీపాలు ఏర్పాటు చేయించే దిశగా చర్యలు ప్రారంభించాం అని తెలిపారు.

మల్కాపూర్ శివారులోని మున్సిపల్ డంపింగ్ యార్డ్‌లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చెత్త తగలబెడుతున్నారని కమిషనర్ జె. అరుణశ్రీ ఎన్టిపిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.




చెత్తను కాల్చడం నిషేధం కిందకు వస్తుందని, సదరు వ్యక్తులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఉమ్మడి కన్నాల గ్రామంలో కోతుల సంచలనం..!

- **పంటలు, ప్రజలపై దాడులు – గ్రామస్తుల ఉపశమనం కోసం ముందుకొచ్చిన సేవా బృందం**

**పెద్దపల్లి, నవంబర్ 12(డిడి9 వార్త)**

గ్రామంలో కోతుల ఉల్లాసం ఇప్పుడు భయాందోళనగా మారింది. చిన్నపాటి పంటలు, కూరగాయలతో పాటు గ్రామస్తులపై కూడా కోతులు దాడులు జరపడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాటసారులు, మహిళలు, చిన్నారులు కోతుల దాడులతో గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ సమస్యను గ్రామంలోని మహిళలు, సామాజిక సేవకురాలు డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య దృష్టికి తీసుకువచ్చారు. ఆమె స్పందించి గ్రామ ప్రజల సమస్యను వాట్సాప్ గ్రూపుల ద్వారా పంచుకోవడంతో బుర్ర సదిగౌడ్, బూతగడ్డల కుమార్, అరికాల సతీష్, తొగరి తిరుపతి ముందుకు వచ్చి కోతులను పట్టే బృందాన్ని పిలిపించి అడ్వాన్స్ చెల్లింపులు చేశారు. రేపటి నుండి కోతులను పట్టడం ప్రారంభించి, వాటిని దూర అడవుల్లో వదిలివేయనున్నట్లు తెలిపారు. తాత్కాలికంగా ఉపశమనం లభిస్తుంది. కోతులు తక్కువైనప్పుడు గ్రామ ప్రజలపై దాడులు తగ్గుతాయి అని డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య తెలిపారు. కోతులను పట్టే ఓదెలు కూడా వీటిని సురక్షితంగా అడవుల్లో వదిలేస్తామని చెప్పారు. గ్రామ ప్రజలు తమ సమస్య పరిష్కార దిశగా అడుగులు పడటంపై సంతోషం వ్యక్తం చేస్తూ, సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఐదుగురిని అభినందించారు. గ్రామ అభివృద్ధి కోసం ముందుకొచ్చే వారందరికీ స్వాగతం అని సేవా బృందం తెలిపింది.



# కులం పేరుతో దళిత నాయకుడిపై దాడి

- హత్యాయత్నం చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి
- అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్
- గోదావరిఖని ఏసీపీ, సీఐలకు ఫిర్యాదు చేసిన దళిత సంఘాలు

**పెద్దపల్లి, నవంబర్ 12(డిడి9 వార్త)**

విటల్‌నగర్‌కు చెందిన దళిత నాయకుడు, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు కనకం గణేష్ పై కులం పేరుతో దూషణలు చేస్తూ దాడి చేసి హత్యాయత్నం చేసిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది.

ఈ నేపథ్యంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, బహుజన్ సమాజ్ పార్టీ, ధర్మ సమాజ్ పార్టీ నేతలు బుధవారం గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, వన్‌టౌన్ సీఐలను కలిసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం నేతలు మాట్లాడుతూ... బెల్ట్‌షాపులు నడుపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న రంజిత్ యాదవ్ అనే వ్యక్తి, మాజీ కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్ యాదవ్ ప్రోత్సాహంతో కనకం గణేష్‌పై దాడి చేశాడు. కులం పేరుతో దూషణలు చేస్తూ ఇనుపరాడ్లతో దాడి చేసి చంపేందుకు ప్రయత్నించారు అని ఆరోపించారు. సంబంధం లేని విషయంలో కేవలం ఫిర్యాదు చేశాడనే అనుమానంతో ఈ దాడి జరగడం దారుణమని, నిందితులపై హత్యాయత్నం మరియు ఎస్సీ/ఎస్టీ





అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, ఇరుగురాళ్ల కిష్టయ్య, బూడిద మహేందర్, పంజా అశోక్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య, సింగరేణి ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పోచన్న, ఏఐటియుసి నాయకులు ఎంఎ కరీం, శనిగరపు చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.



# క్రీడలు భవిష్యత్తుకు మార్గం : ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**నిజామాబాద్, నవంబర్ 12 (డీడీ9 వార్త) :**

మెండోరా మండలంలో 69వ ఎస్ జి ఎఫ్ అంతర పాఠశాల క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి అత్యంత కీలకమని, గెలుపోటములను స్ఫూర్తితో స్వీకరించాలని సూచించారు. నూతన మండలం ఏర్పడిన వెంటనే ఇంత గొప్పగా క్రీడలను నిర్వహించిన ఉపాధ్యాయ, పీఈటీ బృందాన్ని ప్రశంసించారు. క్రీడాకారులకు ప్రోత్సాహంగా దయానంద రెడ్డి సహకారంతో బూట్లు, డ్రెస్సులు అందజేస్తానని హామీ ఇచ్చారు. జాతీయ స్థాయి క్రీడలు నిర్వహిస్తే తన పూర్తి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్చ్ ఫాస్ట్‌లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఆయన మెమొంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డివైఎస్ఓ పవన్, విద్యా సాగర్ రెడ్డి, ఎంఈఓ మల్లేష్, రాజకుమార్, గ్రామభివృద్ధి కమిటీ సభ్యులు, సొసైటీ చైర్మన్లు, పాఠశాల యాజమాన్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మినీ రైస్ మిల్ ను పరిశీలించిన కలెక్టర్

- స్థానిక మహిళా సంఘాలకు ఆర్థిక లాభం కలుగుతుంది- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

**కామారెడ్డి,నవంబర్ 12(డిడి9 వార్త) :**

బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మినీ రైస్ మిల్ పనితీరును పరిశీలించారు.మినీ రైస్ మిల్ గంటకు సుమారు 250 కిలోల వడ్లను బియ్యంగా ప్రాసెస్ చేయగలదని, సింగిల్ ఫేస్ కరెంట్ ద్వారా పని చేయగలదని, అలాగే పాలిష్ స్థాయిని అవసరానికి అనుగుణంగా నియంత్రించవచ్చని ఆయన వివరించారు.జిల్లా కలెక్టర్ ప్రకారం, గ్రామస్థాయిలో ఇలాంటి యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా రైతులు మరియు స్థానిక



మహిళా సంఘాలకు ఆర్థిక లాభం కలుగుతుంది. దీనిని ఒక ఎంటర్‌ప్రైజ్‌గా అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. మినీ రైస్ మిల్ ద్వారా గ్రామీణ ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని, రైతు ఆదాయాన్ని పెంచడంలో ఇది సహాయపడతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో DRDO శ్రీ సురేందర్, అదిషనల్ DRDO విజయ లక్ష్మి, DCO, DSCO, DPM మరియు అన్ని మండలాల APM లు పాల్గొన్నారు.






# విద్యార్థుల సృజనాత్మక ప్రతిభకు వేదిక ఫ్యాన్సీ డ్రెస్ ప్రదర్శన

బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 12 (డీడీ9 వార్త) : శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాల, లయన్స్ క్లబ్ ఆఫ్ అచన్‌పల్లి సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో బుధవారం ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రకృతి అంశాలు, స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు, 28 రాష్ట్రాల వేషధారణలు, డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, వ్యవసాయదారులు వంటి పలు అంశాలపై అద్భుతంగా తయారై, తమ ప్రదర్శనల ద్వారా చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. కృష్ణమోహన్ మాట్లాడుతూ... విద్యార్థులలోని సృజనాత్మకతను, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలోని భయాన్ని తొలగించవచ్చని తెలియజేశారు. ఈ పోటీలకు ఎస్.ప్రసూన, బి.నీలిమ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించగా, కిరణ్ సంప్రదాయ వేషధారణకు ఎస్. స్నేహశ్రీ, ఝాన్సీలక్ష్మిబాయి వేషధారణకు షిక, మహారాష్ట్ర వేషధారణకు సవన్న, డాక్టర్లుగా మల్లిక్ ఫాహద్, కె.పి. వేదాంత్, వ్యవసాయదారునిగా నిశాంత్ ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. పాఠశాల పి.ఆర్.బి శ్రీ ఆర్. చక్రవర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఏడుజర్లపల్లి గ్రామస్తుల వినతి – ప్రభుత్వ భూమిని దేవాలయాల కోసం కేటాయించాలంటూ తాసిల్దార్‌కు ఫిర్యాదు

**వాజేడు, నవంబర్ 12 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని ఏడుజర్లపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంపై వివాదం తలెత్తింది. గ్రామంలో ప్రభుత్వ భూమిపై కంటైనర్ ఆసుపత్రి, పంచాయతీ బిల్డింగ్ ఇప్పటికే నిర్మించగా, మిగిలిన భాగాన్ని దేవాలయాల నిర్మాణం కోసం ఉంచినట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే, అదే గ్రామానికి చెందిన ఓ గిరిజన వ్యక్తి ఆ స్థలాన్ని ఆక్రమించడానికి యత్నిస్తున్నాడని గ్రామ యువకులు ఆరోపించారు.

ఈ నేపథ్యంలో ఏడుజర్లపల్లి గ్రామ యువకులు, ప్రజలు కలిసి బుధవారం వాజేడు తాసిల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ నేతృత్వంలో జరిగిన ఈ వినతి కార్యక్రమంలో, గ్రామస్తులు ఆక్రమణకు ప్రయత్నిస్తున్న వ్యక్తిపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ఆ భూమిని దేవాలయాల నిర్మాణానికి అధికారికంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.